
'కాంగ్రెస్ ఇన్‌చార్జి'గా పైడిమళ్ల రాములు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గ అఖిలభారత అసంఘటిత కార్మిక ఉద్యోగుల కాంగ్రెస్ ఇన్చార్జిగా పైడిమల్ల రాములును నియమించినట్లు రాష్ట్ర కమిటీ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్, తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పోరాటం చేసిన రాములు సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించినట్లు వారు తెలిపారు. ద్యుగ్యల వేణు గౌడ్, యంసాని, నాగరాజు, జిల్లా, చేర్మెన్ జెట్టి, కనకరాజు, ప్రధాన కార్యదర్శి, అనిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు. బాధ్యతలు అప్పగించిన భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అధ్యక్షులు, అయితప్రకాష్ రెడ్డి, ఎంపీపీ, కావటి రంజిత, రవీందర్, మండల్ అధ్యక్షులు, రేపాక రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




నవతెలంగాణ

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

1

మంగళవారం 21 ఫిబ్రవరి 2023



రామప్పలో వైభవంగా అగ్నిగుండాలు

నవతెలంగాణ - ములుగు

మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో ఉన్న రామప్ప దేవాలయం అవరణాలో మహాశివరాత్రి చివరి రోజు సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అగ్నిగుండాల కార్యక్రమం ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు, వేద పండితులతో కలిసి రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు ఏర్పాటు చేసిన ప్రాంతానికి చేరుకుని అగ్నిగుండాలలో నడిచారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కాంగ్రెస్‌లో సయోధ్య కుదిరేనా ?

- పాదయాత్రలోనూ ఎవరి దారి వారిదే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎ రేవంత్‌రెడ్డి 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్రలోనూ కాంగ్రెస్ నేతలు ఎవరి దారి వారిదేనన్నట్లు వ్యవహరిస్తున్నారు. తొలుత మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర జరిగినా నర్సంపేట నియోజకవర్గంలో మినహాయించిన విషయం విదితమే. సోమవారం సాయంత్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పాదయాత్రను రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలోనూ ఇక్కడి నుండి పార్టీ టికెట్‌నాశిస్తున్న హన్మకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఎవరికివారే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. ఎవరికివారే ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తుండడం గమనార్హం. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డి మేడారంలో పాదయాత్రను ప్రారంభించిన రోజే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 'నాయిని' పాదయా త్రను ప్రారంభించడం గమనార్హం. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగనుంది. ఇందుకు 'కొండా' దంపతులు ఏర్పాట్లు చేస్తున్నారు. 'కొండా' దంపతులను వ్యతిరేకించే వారు పాదయాత్రకు దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో టిపిసిసి అధ్య



క్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు రేవంత్‌రెడ్డి ప్రగతిభవన్‌పై చేసిన వ్యాఖ్యలు ఒకటైతే, రెండోవైపు పార్టీలో కీలక నేతలు పాదయాత్రలో అంటీఅంటనట్లుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. తొలుత జిల్లాలో రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర పూర్తి చేయాలని భావించారు. ఇందుకనుగుణంగా ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద మొక్కి పాదయాత్రను ప్రారంభించారు. ములుగు నియోజకవర్గంలో పాదయాత్రను ముగించి నర్సంపేట నియోజకవర్గంలో ప్రవేశించాల్సి వుండగా, అకస్మాత్తుగా రూట్ మ్యాప్ మార్చి నర్సంపేట నియోజకవర్గాన్ని వదిలేసి మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మండలం నుండి ప్రారంభించారు. దీంతో రేవంత్‌రెడ్డికి, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దొంతి మాధవరెడ్డికి మధ్య విభేధాలున్న విషయం బహిర్గతమైంది. 'దొంతి' ఇదే క్రమంలో తన నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభించారు.

వరంగల్ డిసిసి పీఠంపైనే విభేధాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, జనగామ, భూపాలపల్లి జిల్లాల డీసీసీల అధ్యక్షుల నియామకంలో తీవ్ర జాప్యం నెలకొంది. వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని దొంతి మాధవరెడ్డి తన సన్నిహితుడు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డికి ఇప్పించడానికి తీవ్రంగా ప్రయత్నించారు. ఈ పదవి కోసం 'కొండా' దంపతులు తమ అనుచరుడు నల్గొండ రమేష్‌కు ఇప్పించుకోవడానికి పట్టుపట్టారు. దీంతో వరంగల్ డిసిసి అధ్యక్ష పదవిపై ప్రతిష్ఠంభన నెలకొంది. దీంతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై కోపం పెంచుకున్న 'దొంతి' పాదయాత్ర విషయంలో మోకాలొడ్డినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గాన్ని మినహాయించి మిగతా 6 నియోజకవర్గాల్లో పాదయాత్రను తొలిదశలో పూర్తి చేశారు. భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి విషయంలోనూ ప్రతిష్టంభన నెలకొంది. ఇక్కడ మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు తన సన్ని హితుడికి డీసీసీ అధ్యక్ష పదవిని ఇప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గండ్ర సత్యనారాయణరావు ఈ పదవిని ఆశిస్తున్నారు. దీంతో ఇక్కడ కూడా నిర్ణయం పెండింగ్‌లో ఉంది. జనగామ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి విషయంలోనూ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యల మధ్య పీటముడిగా మారింది.

వరంగల్ పశ్చిమలోనూ పోటాపోటీ..

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తమ ఆధిపత్యం ప్రదర్శించడానికి తీవ్రంగా ప్రయత్నించే అవకాశాలున్నాయి. వీరిద్దరూ వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుండి పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం నుండి ప్రారంభమయ్యే పాదయాత్ర ఉత్కంఠరేకెత్తిస్తుంది. మంగళవారం సైతం నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగించి సాయంత్రం నాటికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రవేశించనుంది. గత ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన 'జంగా' ఈసారి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తానని ముందే ప్రకటించారు. పలుమార్లు నియోజకవర్గంలోని కాజీపేట ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలను ఆయనే స్వయంగా నిర్వహించారు. దీనిపై 'నాయిని' టీపీసీసీ క్రమశిక్షణా సంఘానికి ఫిర్యాదు చేయడంతో 'జంగా'ను నియంత్రించారు. నాటి నుండి 'పశ్చిమ'లో ఈ ఇద్దరి నేతల మధ్య టగ్ ఆఫ్ వార్ నెలకొంది. రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో రెండు వర్గాలు పోటాపోటీగా ఆధిపత్యం ప్రదర్శించడానికి రంగం సిద్ధం చేసుకున్నాయి.



మతసామరస్యానికి ప్రతీక కాజీపేట దర్గా

- దేశాన్ని విభజించాలని చూస్తున్న కేంద్రం
- నరేంద్ర మోడీకి కేసీఆర్ వసూళ్ల బినామీ..
- కుస్రు పాషా సేవలు కాంగ్రెస్ పార్టీకి కావాలి
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-కాజీపేట

మత సామరస్యానికి ప్రతీకగా కాజీపేట దర్గా నిలుస్తుందని, దేశాన్ని విభజించాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జూడో యాత్రలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట దర్గలోని హజ్రత్ సయ్యద్ షా బియాబాని దర్గాను సోమవారం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి కుసురుపాష రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రేవంత్ రెడ్డి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... దర్గా కాజీపేటకు అందిస్తున్న దర్గా పీఠాధిపతి కుసురుపాషా సేవలు రాష్ట్రమంతా అందించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చులు రాజేస్తు పాలన సాగిస్తుందని, రాజకీయ ప్రయోజనాల కొరకు మతం పేరుతో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని విభజించాలని చూస్తుందన్నారు. స్వాతంత్ర ఉద్యమకారులుగా చెప్పుకుంటున్న వ్యక్తులు నేడు దేశాన్ని సొంత లాభాల కోసం అమ్మకాలు చేస్తున్నారన్నారు. స్వాతంత్ర ఉద్యమ త్యాగాల పార్టీ కాంగ్రెస్ అని దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. దేశాన్ని విభజించాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రాహుల్ గాంధీ దేశమంతట పాదయాత్ర నిర్వహించారని అన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో తాము హాత్ సే హాత్ జూడో యాత్ర ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీలను ఏకం చేసి మైనార్టీల అభివృద్ధికి కృషి చేసే బాధ్యత కుసురు పాషాపై ఉందని అన్నారు. ప్రజల ఆశీస్సులతో తాము మళ్లీ దర్గాను సందర్శిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మైనార్టీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, హను మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, దర్గా యువ పీఠాధిపతి భక్తియర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌మేళాకు విశేష స్పందన

- 1800 మంది దరఖాస్తుల స్వీకరణ ... 1052మంది ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది.ఎస్ఎల్బీ గార్డెన్స్‌లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంథని నియోజకవర్గంతో పాటు భూపాలపల్లి, పేద్దపల్లి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో సుమారు 47బహుళజాతి కంపెనీలు పాల్గొని విద్యార్హత ఆదారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు.నియోజకవర్గంలోని ఆయా మండలాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 1800 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకోగా,1052మంది అభ్యర్థులను ఆయా కంపెనీల హెచ్ఆర్‌లు ఎంపిక చేశారు.జాబ్‌మేళాలు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు రూ. 15వేల నుంచి రూ.40వేల వేతనాలు ఆయా కంపెనీలు చెల్లిస్తాయని తెలిపారు.ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేతుల మీదుగా ఎంపిక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడారు జాబ్‌మేళాలో ఉద్యోగాలకు ఎంపికై అభ్యర్థులు నేరుగా వెళ్లి జాయిన్ కావాలన్నారు. ఎలాంటి అపోహాలకు పోవద్దని, ఒక్క అడుగు ముందుకు వేస్తేనే భవిష్యత్‌లో ఎన్నో సాధించే అవకాశం ఉందన్నారు. ఈ జాబ్‌మేళా ద్వారా వచ్చిన ఉద్యోగాన్ని వదులు కోకుండా తమ కలలకు సాకారం చేకూర్చుకోవాలని సూచించారు. ఏ ఉద్యోగానిక వెళ్లినా ఎక్స్‌పీరియన్స్ అడుగుతారని, ఇలాంటి ఉద్యోగాలతో ఎక్స్‌పీరియన్స్ సంపాదించుకోవచ్చని హితవు పలికారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఎల్లవేళలా పేదవారికి అండగా నిలుస్తుందని, ట్రస్టు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జాబ్‌మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల హెచ్ఆర్‌లకు మెమొంటోలు అందజేశారు.



నీటి ఎద్దడి లేకుండా చూడాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ

మండలంలో ఎండాకాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని వివిధ శాఖల అధికారులతో మండల అభివద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో బోరింగులను మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లు సమన్వయంతో నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా ప్రతి అధికారి చొరవ చూపాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించే బాధ్యత ఏఈలదేనన అన్నారు. అధికారులు ప్రజల సహాయంతో పనిచేసి మండల అభివద్ధికి తోడ్పడాలని సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు అందే విధంగా ప్రతి అధికారి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షులు ఇంగ మహేందర్, ఎంపీపీ లక్ష్మీ రవి, జెడ్పీటీసీ విజయముత్యం, పీఏసీఎస్ చైర్మన్ విజన్ రావు, ఎంపీడీవో సురేందర్ గౌడ్, తాసిల్దార్ షర్ఫుద్దీన్, సర్పంచులు శ్రీనివాసరావు, నిషిద్ధ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. సోమవారం గోరుకొత్తపల్లిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకే రెండో విడత కంటి వెలుగును ప్రవేశపెట్టారని అన్నారు. ఒక కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రజలు సద్విని చేసుకోవాలని తెలిపారు. కంటి పరీక్షలు చేసుకుని అవసరమైన వారికి అద్దాలను అప్పటికప్పుడే ఇస్తారని అన్నారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేసి మందులు తో పాటు ఆపరేషన్ కోసం వరంగల్ లోని వివిధ ఆసుపత్రులకు పంపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ రవి, జెడ్పీటీసీ విజయముత్యం, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీందర్రావు, సర్పంచ్ సూదనబోయిన రజిత, ఎంపీటీసీ హమీద్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మట్కా సంతోష్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతిరావు, నాయకులు మోహన్ రావు, విష్ణు, శ్రీను రాజు చంద్రమౌళి సంతోష్ నవీన్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 23న భూపాలపల్లికి మంత్రి కేటీఆర్ రాక

బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే గండ్ర పరిశీలన



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 23న ఐటీ పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటన సందర్భంగా అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న బారీ బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళిపి శోభ రఘుపతిరావు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు శిరుప అనిల్, జిల్లా నాయకులు ఉన్నారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

గణపురం : ఈనెల 23న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మండల కేంద్రానికి రానున్న క్రమంలో సోమవారం జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ప్రారంభానికి ముస్తాబైన తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. సొసైటీ ఎదురుగా ఉన్న ప్లాట్లలో హెలిప్యాడ్ స్థలాన్ని కేటాయించారు. ఆ స్థలంలో ముమ్మరంగా పనులు సాగిస్తుండగా ఆ ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. అనంతరం నూతన తాహసిల్దార్ కార్యాలయానికి చేసుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ వెంట డిఎస్పి రాములు, సీఐలు పులి వెంకట్ గౌడ్, రాజిరెడ్డి, ఎస్ఐ అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఐటీ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పలు కార్యక్రమాల ప్రారంభోత్సవాలు చేసేందుకు ఫిబ్రవరి 23న మంత్రి కేటీఆర్ జిల్లాలో పర్యటిస్తున్నారని, మంత్రి ఎర్రబలి దయాకర్ రావు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, గిరిజన స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, బీసీ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఫిబ్రవరి 23న జిల్లాలో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలోనే మంత్రుల బృందం వచ్చేందుకు గన్‌పూర్ మండలంలో హెలిపాడ్ ఏర్పాటు చేస్తున్నామని, వీరు పాల్గొనే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యక్రమం వద్ద జిల్లా అధికారులు నోడల్ అధికారిగా నియమిస్తామని అన్నారు. వారు స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పలువురు మంత్రుల పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో హెలిపాడ్ వద్ద నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని, మంత్రుల బందం తో వచ్చే ఉన్నతాధికారులు, ఇతర సహాయ సిబ్బంది స్థానికంగా అవసరమైన భోజన వసతి ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 23న కేటీఆర్ మంత్రుల బృందం జిల్లాలో ఘన్‌పూర్ మండలంలో తహసిల్దార్ కార్యాలయం, నూతన బీసి హస్టల్ భవన ప్రారంభోత్సవం, మంజూరు నగర్‌లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల సౌకర్యార్థం రూ.210 కోట్లతో నిర్మించిన 900 క్వార్టర్లను , రూ.3 కోట్లతో నిర్మించిన ఆర్అండ్‌బీ ప్రభుత్వ అతిధి గృహం, 23 లక్షలతో నిర్మించిన దివ్యంగుల కమ్యూనిటీ భవనం, భాస్కర్ గడ్డలో పేదల కోసం నిర్మించిన 994 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి కేటీఆర్



ప్రారంభిస్తారన్నారు. సుభాష్ నగర్ కాలనీలో రూ.4.5 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. మున్సిపాలిటీలో రూ.12 లక్షలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయం వీధి వ్యాపారుల కోసం నిర్మించిన స్ట్రీట్ వెండార్స్ మార్కెట్‌ను ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో జిల్లాలో చేపడుతున్న పలు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు వివరాలు తెలుసుకొని , రుణాలు, పట్టాలు పంపిణీ చేయనున్నారని తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు సజావుగా జరిగేలా అధికారులంతా కట్టుదిట్టంగా పనిచేయాలని ఆదేశించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వచ్చే మంత్రుల బృందానికి జిల్లాలో ఘన స్వాగతం పలకాలని, జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో నిర్వహించే సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ బలరాం, అడిషనల్ కలెక్టర్ టి.ఎస్ దివాకర,సింగరేణి జనరల్ మేనేజర్ బల్లారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్,జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి పురుషోత్తం, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసి సంక్షేమ శాఖ అధికారిని శైలజ, తహసిల్దార్ లు ఇగ్బాల్,సతీష్ ఎంపీడీఓ అరుంధతి, ఇంచార్జ్ కమిషనర్, అవినాష్,ఆర్ అండ్ బీ డీఈ రమేష్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు బహిరంగ సభను విజయవంతం చేయాలని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కోరారు. సోమవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి 30వ వార్డు రెడ్డి కాలనీలో డప్పుచప్పుళ్లతో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 23న మంత్రి కేటీఆర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు అభివద్ధి పనులను ప్రారంభించి, శంఖుస్థాపనలు చేస్తారని, అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే కేటీఆర్ సభను 50వేల మందితో సక్సెస్ చేస్తామన్నారు. కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు నియోజకవర్గంగా, జిల్లా కేంద్రంగా ఎంతో అభివద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ తరువాత అత్యంత అభివద్ధి చెందిన ప్రాంతం భూపాలపల్లి అని అన్నారు. మంత్రి కేటీఆర్ వచ్చి ఇచ్చే వరాలతో భూపాలపల్లి అభివద్ధిలో మరింత పరుగులు పెడుతుందన్నారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధి ప్రతి వార్డు నుండి 500 నుండి 1000 మందితో సుమారు 20వేల మందిని తరలించాలని సూచించారు. జనాభ తరలింపులో ప్రతి వార్డులో వార్డు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ పటేల్, పీఏసీఎస్ చైర్మెన్



మేకల సంపత్‌కుమార్, కౌన్సిలర్లు మాడ కమల లక్ష్మారెడ్డి, మేకల రజిత మల్లేష్, ముంజాల రవీందర్, పానుగంటి హరీక శ్రీనివాస్, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు క్యాతరాజు సాంబమూర్తి, 30వ వవార్డు అధ్యక్షుడు కేటీ చిత్రంజన్, నాయకులు బీబీచారి, తాటీ అశోక్ గౌడ్, సింగనవేణి చిరంజీవి యాదవ్, కరీం తదితరులు పాల్గొన్నారు.



విజయవంతం చేయాలి : గండ్ర జ్యోతి

చిట్యాల : ఈనెల 23న మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 23వ తేదీన జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు కేటీఆర్ వస్తున్నాడని, సభను విజయవంతం చేయాలని కోరారు. మండల ఇన్‌చార్జిలు కొలుగురి రాజేశ్వరరావు, తాళ్లపల్లి దామోదర్‌గౌడ్, జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్ ,పిఏసీఎస్ వైస్ చైర్మన్ ఎరుగొండ గణపతి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, కో ఆప్షన్ రాజ్ మోహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శులు ఎరుగొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, మెరుగు సంపత్ , తదితరులు పాల్గొన్నారు.



22న హాథ్ సే హాథ్ జోడో యాత్ర

- విజయవంతం చేయాలి : గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఈనెల 22న టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22 న చిట్యాల మండలం చల్లగరిగే గ్రామం నుండి రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర జూకల్, తిరుమలాపూర్, వెంకట్రావ్ పల్లి(సి), చిట్యాల, ఏలేటిరామయ్యపల్లి, నవాబుపేట మీదుగా మొగుళ్ళపల్లికి చేరుకుని బస్టాండ్ సెంటర్ లో పబ్లిక్ కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టాలన్నారు. అనంతరం మండలకేంద్రంలో బస్టాండ్ కూడలిలో జరిగే పబ్లిక్ కార్నర్ మీటింగ్ స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్, పోలినేని లింగారావు, బండి సుదర్శన్ గౌడ్, మండ రవి, తక్కళ్లపల్లి రాజు, చిలుకూరి దేవేందర్ రెడ్డి, యండి రఫీ, నడిగోటి రాము, క్యాతరాజు రమేష్, నీరటి మహేందర్, యార రవికుమార్, ఒనపాకల ప్రసాద్ లతో పాటు ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి


జిల్లా కలెక్టర్ ఎస్ కిష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో వివిధ శాఖల ద్వారా మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్‌తో కలిసి ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వాటికి కారణాలు ఉంటే ప్రజలకు తెలియపరచాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు పెండింగ్ లో ఉండొద్దని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం (35) ఆర్జీలు వచ్చాయన్నారు. ఇందులో 23 అర్జీలు రెవెన్యూ శాఖకు చెందినవన, మిగిలిన 12 అర్జీలు ఇతర శాఖలకు చెందినవని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలకు సంబంధించిన అభివద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. పీహెచ్‌సీల్లో డెంగ్యూ, మలేరియా, కుక్క కాటు, పాము కాటు ఇంజక్షన్ల స్టాక్ అధికంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కె రమాదేవి, జిల్లా వైద్యాధికారి ఏ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి, డీపీఓ వెంకయ్య, సీపీఓ ప్రకాష్, డీఏఓ గౌస్ హైదర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, డీఎం శ్రీరాములు, ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ- ములుగు



అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలా త్రిపాఠికి గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రం సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూములు ఇచ్చేంతవరకు ఉద్యమాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. అర్హులైన నిరుపేదల డబుల్ బెడ్ రూమ్ జాబితా తయారుచేసి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈనెల 28 లోపు డబుల్ బెడ్ రూములు జాబితా సిద్ధం చేయాలని, వివిధ పత్రికలలో వస్తున్న విషయం తెలిసిందనని, అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు సరిపోకపోతే అర్హులైన వారికి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. లేదంటే మేమే ప్రభుత్వ స్థలంలో ఖాళీగా ఉన్న భూములలో గుడిసెలు వేసుకొని జీవిస్తామని అన్నారు. కార్యక్రమంలో మలుగోజు రత్నం, దుంపెల్లి ఝాన్సీ, పారానందుల విజయ, కాగితపు జ్యోతి, భవాని, రాజేశ్వరి, హిమబిందు, పోలగాని ప్రశాంత్, నీలపురం సులోచన, పాస్పోజు రాణి, మహమ్మద్ జరీనా, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇప్పించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహారాష్ట్ర సిరివంచ తాలూకు సంబంధించి 12 గ్రామాల రైతులు మేడిగడ్డ బ్యారేజీబ్యాక్ వాటర్ వల్ల మునిగిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు మొరపెట్టుకున్నారు. సోమవారం హైరి ఎమ్మెల్యే ధర్మరావు బాబాకు వారు విన్నవించారు. 2016నోటిపై చేసినా ఇంతవరకు నష్టపరిహారమే ఇవ్వలేదని అన్నారు. బ్యాక్ వాటర్ వల్ల వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వాపోయారు. నాగపూర్ లో డిప్యూటీ ముఖ్యమంత్రినీ కలిసి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసి అందజేస్తామని ఎమ్మెల్యే చెప్పారన్నారు. తమకు నష్టపరిహారం చెల్లించాలని, లేదంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

మంగళవారం 21 ఫిబ్రవరి 2023



క్వార్టర్ల ప్రారంభానికి డైరెక్టర్ల పర్యవేక్షణ

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో నూతనంగా నిర్మితమైన రామప్ప కాలనీ సింగరేణి క్వార్టర్లు ప్రారంభానికి సిద్ధమైన తరుణంలో డైరెక్టర్లు బలరాం(పా), ఎన్‌వి కే శ్రీనివాస్ (ఆపరేషన్స్)లు సోమవారం పర్యవేక్షించారు. ఈనెల 23న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ రామారావు భూపాలపల్లి ఏరియాకు విచ్చే స్తున్న సందర్భంగా క్వార్టర్ల ప్రారంభం చేయించాలనే సంకల్పంతో సంస్థ సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్‌ఓ-టు జీఎం వెంకటయ్య, జనరల్ మేనేజర్(సివిల్) సీహెచ్ రమేష్ బాబు, ఏజీఎం రామలింగం, డీజీఎం (సివిల్) సత్యనారాయణ, కేటికే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 23 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, డీఆర్‌డీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్ల సేవలు అమోఘం : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

అంగన్‌వాడీ టీచర్ల సేవలు అమోఘమని జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీఓస్ యూనియన్) అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో ములుగు జిల్లా కమిటీ మహాసభ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలను, అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విధులను సక్రమంగా నిర్వహిస్తూ సమస్యలను తన దష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్, అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లతో ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ములుగు జిల్లా అధ్యక్షురాలుగా ఎనగందుల సునీత, కార్యదర్శిగా అనుమాండ్ల భాగ్య, కోశాధికారిగా పుట్ట దేవిక, ఉపాధ్యక్షులుగా కె.మంజుల,లక్ష్మీనర్సమ్మ, సహాయ కార్యదర్శులుగా గోరంట్ల కవిత, ప్రమీల, ఈసీ మెంబర్లుగా సరోజ, సంధ్యారాణిని ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని, యూనియన్ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ నిర్మల,రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీలత, సుమాంజలి, టీఎస్‌జీఓస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజుతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సుమారు 350మంది పాల్గొన్నారు.




గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గిరిజన దర్బార్‌లో 19 దరఖాస్తులను స్వీకరించారు. వాటిపై సెక్టార్ అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, పీహెచ్‌ఓలు రమణ, భారతి, ఎస్‌ఓ రాజ్‌కుమార్, ఈఈ హేమలత, సీడీపీఓ హేమలత, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్, ఏఓ సుప్రజజ్యోతి పాల్గొన్నారు.



ప్రతి కేసు విచారణ జరపాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో పోలిస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గంజాయి, గుట్కా, పేకాటపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, సమూలంగా నిర్మూలించాలని అన్నారు. ఆత్మహత్యల కేసులలో అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. అలాగే పాత నేరస్తులను తనిఖీ చేయాలని దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల ఛేదన గురించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని అన్నారు. అంతకుముందు ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 11 పిర్యాదులు స్వీకరించారు. బాధితులకు చట్టపరంగా న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి వి శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రామ్‌మోహన్‌రెడ్డి, ఇన్స్పెక్టర్‌లు రాజిరెడ్డి, వాసుదేవరావు, రాజేశ్వర్‌రావు, వెంకట్, కిరణ్, రంజిత్‌రావు, సతీష్, సంతోష్, జిల్లా పరిధి ఎస్సైలు పాల్గొన్నారు.

టెన్త్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రీన్ వుడ్ హై స్కూల్, బొమ్మపూర్ ప్రభుత్వ హై స్కూల్, సూరారం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు శ్రీనివాస్ రెడ్డి, కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మపూర్ హెచ్ఎం శంకరయ్య, సూరారం హెచ్ఎం మహేందర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కుమ్మరి రాజు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చించాలి

- సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకులు మనోహర చారి

నవతెలంగాణ- ములుగు

విద్యార్థుల ప్రగతి గురించి వారి తల్లిదండ్రులతో చర్చించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకులు తిరుమల మనోహర చారి అన్నారు. జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తో కలసి సోమవారం ములుగు జిల్లాలోని పలు పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం నిర్వహణ తీరు, పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణను పరిశీలించారు. వెంకటాపూర్ జెడ్పీహెచ్ఎస్, చల్వాయి ఎంపీపీఎస్, ములుగు జిహెచ్ఎస్, చల్వాయి కేజీబీవీ, మోడల్ స్కూల్, నార్లపూర్ జెడ్పిహెచ్ఎస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు విధిగా నిర్వహించాలన్నారు. నూతన ప్రశ్న పత్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షల తరువాత తప్పని సరిగా తల్లి తండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, బోధనోపకరణాలు తయారుచేసుకొని బోధనాభ్యాసన చేయాలని చెప్పారు. మాసాంతపు పరీక్షలను నిర్వహించి ఫలితాలను నమోదు చేయాలని చెప్పారు. ఎస్ఆర్జీలు అమరవాది, రాఘవాచార్య, సముద్రాల శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ బృందం పరిశీలన

గోవిందరావుపేట : మండలంలోని జిల్లా పరిషత్ చల్వాయి ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ పరిశీలక బృందం సోమవారం సందర్శించిందని ప్రధానోపాధ్యా యులు కుంజా రాజేశ్వరరావు అన్నారు. పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించి విద్యార్థుల విద్యా సామర్థ్యాల మెరుగుదలకు సూచనలిచ్చారన్నారు. స్టడీ అవర్ లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర పరిశీలక బందం సభ్యులు టి మనోహరచారి, ఏవిఆర్ ఆచార్యులు, సముద్రాల శ్రీనివాసచారి, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు మొలుగూరి రమేష్, ఉప్పుతల ప్రసాద్, చల్లగురుగుల మల్లయ్య, బూతుక్కారి శ్యామ్ సుందర్‌రెడ్డి, శ్రీరాముల శ్రీనివాసరావు, భూక్య సరిత, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సర్పంచ్, పాలకమండలి

నవతెలంగాణ-రేగొండ



రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ దగ్గు సంధ్య వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ కొమురోజు కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీని వీడి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామపంచాయతీ పాలకమండలి వార్డు సభ్యులతో పాటు దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర దంపతులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత పాలకులు చేసిన అభివద్ధి కంటే సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు ఎంతో అభివద్ధి చెందుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమదష్టితో చూసుకుంటూ అన్ని ప్రాంతాల ప్రజలకు నిష్పక్షపాతంగా అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ఫలాలు అందేలా చేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిన అభివద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ హింగ మహేందర్, మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, జెడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్రావు, జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, నాయకులు విద్యాసాగర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాసరావు, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులే

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



పేదల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో బీజేపీ నాయకురాలు కీర్తి రెడ్డి కమ్యూనిస్టులపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వడం లేదని పేదల పక్షాన సర్వే నెంబర్ 280 ప్రభుత్వ భూమిలో సుమారు మూడు వేల గుడిసెలు వేసుకుని ఉంటే తమ పార్టీ ఆధ్వర్యంలో వారికి అండగా నిలిచామన్నారు. పోరాటల ద్వారా జిల్లాలో కారల్ మార్క్స్ కాలనీ, సిఆర్‌నగర్, జవహర్ కాలనీలో పేదలందరూ నివాసం ఉంటున్నారని గుర్తు చేశారు. బూర్జవ పార్టీల లాగా పైసలు వసూలు చేసే సంస్కృతి తమకు లేదని, కమ్యూనిస్టులు పైసలు వసూలు చేసినట్టు రుజువు చేస్తే ఏ చర్చకైనా తాము సిద్ధమని.. మీరు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌కు కొమ్ముకాస్తున్నారని అనడం సరైనది కాదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేసిన విషయం గుర్తు చేసుకోవాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తోందన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టులపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, సోత్కు ప్రవీణ్,క్యాత్రజ్ సతీష్, కుడుదుల శ్రీకాంత్, రాజేశ్వరి, 100 మంది గుడిసవాసులు పాల్గొన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని పాతరేద్దాం

- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బీఎంఎస్)

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి నానాటికి రాజకీయ జోక్యం పెచ్చురెల్లిపోతున్నదని, దానిని పాతరెద్దామని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బీఎంఎస్) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అన్నారు. సోమవారం బీఎంఎస్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా బొగ్గు గనుల్లో నిర్వహిస్తున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా వివిధ గనుల అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డ్ సమావేశం ఏర్పాటు చేసి అలవెన్స్‌లపై పూర్తిస్థాయి ఒప్పందం చేయాలన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి క్వార్టర్లను రాజకీయ జోక్యంతో ఇతరులకు ఇవ్వద్దని అన్నారు. తాత్కాలిక నివాసాలైనా బ్యారెక్స్ లలో నివసిస్తున్న కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించాలని, తదితర వాటితోపాటు ఏరియాలో సింగరేణి యాజమాన్యం డిస్మిస్ చేసిన 47 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. భూపాలపల్లి ఏరియాలో పనిచేసే మెడికల్ అన్ఫిట్ ఉద్యోగుల సర్వీస్ రికార్డులలో కేసులను లోకల్‌లో జీఎం స్థాయి త్రీమన్ కమిటీ ఏర్పరిచి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ ఉద్యోగులకు సకాలంలో విచారణ పూర్తి చేసి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియాలోని కేటీకే-1, 5,6,8, ఓసి టు గనులలో గని మేనేజర్ల గురించి పత్రాలు అందించారు. కేటీకే వన్ గనిలో అప్పాని శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, భాస్కర్, లక్ పతి , వి. సుజేందర్, మల్లారెడ్డి, రఘుపతి రెడ్డి, రమేష్, బ్రాంచ్ కార్యదర్శి సాంబయ్య గౌడ్ జనార్దన్ బత్తుల స్వామి, రాజిరెడ్డి, మొగిలి, జనార్దన్, సదనందం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులంటేంటో చూపిస్తాం...

- ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ

నవతెలంగాణ-ములుగు



జీతాలు, డీఏల చెల్లింపుల్లో ఆలస్యం పట్ల ఉద్యోగులకు కోపం లేదని, తెలంగాణలో ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు లేవని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడడం సరికాదని, తమ జిల్లాకు వస్తే ఉద్యోగులంటేంటో చూపిస్తామని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. సోమవారం ములుగులో విలేకర్లతో వారు మాట్లాడారు. గత పీఆర్సీ అమలు సమయంలో చాలా నష్టపోయామని, ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని సీపీఎస్ రద్దు చేయంచి జూలై నుండి కొత్త పీఆర్సీ అందుకునేలా పోరాటాలు చేస్తామని అన్నారు. ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జాయింట్ కన్వీనర్ ఏళ్ళ మధు సూదన్, కో కన్వీనర్లు గుల్లగట్టు సంజీవ, అన్నవరం రవికాంత్, సర్వర్ అహ్మద్, హాట్కర్ సమ్మయ్య, మంకిడి రవి, జేఏసీ నాయకులు కుమార్, మొగిలి, పాషా, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లికి ఆర్టీసీ బస్సు నడపాలి

నవతెలంగాణ -భూపాలపల్లి డెస్క్



మారుమూల గ్రామమైన రెడ్డిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామస్తులు కోరారు. సోమవాంర భూపాలపల్లి డిపో మేనేజర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. కనుకునూరుకు వచ్చే బస్సును రెడ్డిపల్లి వరకు బస్సు నడిపితే గ్రామ ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, రెడ్డిపల్లి సర్పంచ్ అజ్మీర విమల ఫుల్ సింగ్ నాయక్, కనుకనూర్ సర్పంచ్ కుడుముల లక్ష్మి రాంబాబు, కొర్ర జగపతి నాయక్, పాలడుగుల రాజు పాల్గొన్నారు.



కేర్ ఇండియా స్వచ్ఛ భారత్ ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

కరోనా సమయంలో ఉత్సాహంగా పనిచేసిన వారికి కేర్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వారు స్వచ్ఛభారత్ బెస్ట్ ప్రశంసా పత్రాలను సోమవారం అందించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి బాపూలే నేషనల్ అవార్డు గ్రహీత రేండ్ల సంతోష్ మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ ఎయిర్ ఇండియా టాటా ప్రాజెక్ట్‌లో భాగంగా శానిటైజేషన్ ప్రోగ్రాం పార్టిసిపేషన్‌లో కరోనా సమయంలో ఉత్తమంగా పనిచేసిన చల్వాయి గ్రామానికి చెందిన సర్పంచ్ ఈసం సమ్మయ్య, మందడి సుమలత కందుకూరి సాంబయ్యకు బెస్ట్ ప్రశంసా పత్రాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాంపూర్ణచందర్. నాయకులు దర్శనాల సంజీవ, బొడిగ రఘువీర్, మేడిపల్లి రమేష్, గ్రామానికి చెందిన వెంకన్న, ఏ వెంకన్న, వీరలక్ష్మి, కేర్ ఇండియా సీఆర్పీలు రూప్ సింగ్ సాయిప్రియ పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రరెడ్డి బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీ నరసింహారావు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన మణెమ్మకు మంజూరైన రూ.60,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, శ్రీపతి సాంబయ్య, హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీలో సోమవారం బాల కార్మికులపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై హరీష్ పాల్గొని బాల కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ... ఛత్తీస్ ఘడ్ నుంచి వచ్చే లేబర్ కార్మికుల్లో బాల బాలికలను పనులలో పెట్టకూడదని తెలిపారు. పనిలో పెట్టుకుంటే సదరు రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డీసీపీఓ ఓంకార్, సర్పంచ్ సరస్వతి, రైతులు పాల్గొన్నారు.



కంటి వెలుగును పర్యవేక్షణ

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం మురుమూరు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం జిల్లా క్వాలిటీ కంట్రోల్ టీం పర్యవేక్షించింది. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి సమస్యలు వున్న ప్రతివారికీ సదుపాయాలు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీణ్ రెడ్డి, రాజన్న, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,ప్రభు చరణ్, డీఈఓ ప్రశాంత్ , వైద్య సిబ్బంది ఛాయాదేవి, శేఖర్, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి వీధి సీసీ రోడ్డుగా మారాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాంనగర్ గ్రామపంచాయతీ పరిధి గ్రామాలలో ప్రతి వీధి సీసీ రోడ్డుగా మారాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని రాంనగర్ పంచాయతీ పరిధి ఎల్బీనగర్ గ్రామంలో సర్పంచ్ భూక్య మోహన్ రాథోడ్ ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాల్లో అభివద్ధి జరగలేదని బీఆర్ఎస్ పాలనలో జరుగుతోందన్నారు. ముందు ముందు మరిన్ని అభివద్ధి పనులను పంచాయతీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లక్ష్మారెడ్డి రాంనగర్ గ్రామ అధ్యక్షుడు సుమన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సనప కష్టారావు , బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



మైనింగ్ స్టాఫ్ దీక్ష విరమన

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో కేఎల్పి గని ప్రమాదంలో మైనింగ్ సర్దార్ సాధుల ప్రకాష్‌ను బాధ్యున్ని చేస్తూ యాజమాన్యం డిస్మిస్ చేసిన సంఘటనపై మైనింగ్ స్టాఫ్ చేపట్టిన దీక్షను సోమవారం సింగరేణి డైరెక్టర్లు బలరాం (పా), ఎన్ వి కె శ్రీనివాస్(ఆపరేషన్స్) హామీతో విరమించారు. కార్మిక సంఘాలైన టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో మైనింగ్ సిబ్బంది రెండు రోజులుగా జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు మూకుమ్మడిగా ప్రకాష్ కు న్యాయం చేయాలని పట్టు పట్టబట్టారు. డైరెక్టర్లు ఇలాంటి సంఘటనలు పురాతన కాకుండా చూసుకోవాలని సూచించారు.



జిల్లా పోలీస్ విభాగానికి కొత్తగా రెండు జాగిలాలు

నవతెలంగాణ- ములుగు

వివిధ రాష్ట్రాలకు సంబంధించిన 36 పోలీస్ జాగిలాలకు ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ(ఐఐటిఏ) మోయినాబాద్ లో 16 జూన్ 2022 నుండి 16 ఫిబ్రవరి 2023 వరకు 8 నెలల శిక్షణ ఇచ్చారు. ఇందులో ములుగు జిల్లాకు గాను పేలుడు పదార్థాల విభాగంలో బ్రోనో నార్కోటిక్ విభాగం నుండి రాంబో అనే రెండు జాగిలాలు ఉత్తీర్ణత సాధించగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గాష్ ఆలం ముందు హాజరు పర్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ములుగు జిల్లా మావోయిస్టు ప్రాంతం కావడంతో జిల్లాకు జాగిలాలు అత్యంత అవసరమని అన్నారు. వాటిని నిర్వహించడంలో పూర్తిస్థాయి శిక్షణ పొందిన కాన్స్టేబుల్స్ ఎం అశోక్ (బ్రోనో హ్యాండ్లర్), ఏ రమేష్ (రాంబో హ్యాండ్లర్), జి అశోక్(స్పేర్ హ్యాండ్లర్)ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సదానందం, ఆర్ఐ(అడ్మిన్0 స్వామి, ఆర్ఐ(ఆపరేషన్స్) కిరణ్, ఏఆర్ ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలం ముకునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుండవేన కృష్ణ, అట్టం శ్రీను,మట్టి ప్రసాద్, పొడెం సురేందర్‌తోపాటు 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి , పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా యువనాయకులు జక్కు రాకేష్ గార్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో సోమవారం చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి జెడ్పీ చైర్మెన్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, ముకునూరు సర్పంచ్ ఆలం సత్యనారాయణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారంకు చెందిన ఇందుర్తి కనకయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి బాధిత కుటుంబాన్ని సోమవారం సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఆయనవెంట స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జయపాల్ రెడ్డి, నాయకులు కోసరి రాజు, పెద్దిరెడ్డి వేణు, సురేంద్ర చారి, పంగ ఇంద్రయ్య, రాజు, కొమరయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ శివారు పంచరాయి తండాకు చెందిన బానోత్ వెంకన్న తన కొడుకు శివ (12)ను సోమవారం వరంగల్‌లోని ఒక హాస్టల్‌కు పంపించేందుకు ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. ఈక్రమంలో సంగెం మండలం గవిచర్ల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాలీని త ప్పించబోగావారి బైకు అదుపుతప్పింది. ఈక్రమంలో వెనుకాల కూర్చున్న శివ ఒకేసారి ఎగిరి కింద పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతోవారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రజావాణికి వినతుల వెల్లువ



నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రావీణ్య ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 65 ఫిర్యాదులురాగా, విభాగాల వారిగా ఇంజనీరింగ్ విభాగం 14, టౌన్ ప్లానింగ్ విభాగం 33, పన్నుల విభాగం 8, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 7, నీటి సరఫరా విభాగంలో 3 ఫిర్యాదులు వచ్చాయి. బల్దియా పరిధిలోని 65వ డివిజన్‌చింతగట్టు తల్లి తెలంగాణ విగ్రహం నుండి రైస్‌మిల్లు వరకు కంకరపోసి సంవత్సరం గడిచిన రోడ్డు పోయడం లేదని, అదే విధంగా డ్రైనేజీ వీధిలైట్లు సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ప్రవీణ్యకు వినతిపత్రంను సిపిఐ(ఎం) 65 డివిజన్ పార్టీ కార్యదర్శి పుల్ల అశోక్ అధ్వర్యంలో అందజేసారు.మున్సిపల్ కార్మిక సంఘాల నాయకత్వంలో ని నగర కమిషనర్‌ని కలిసి మున్సిపల్ జవాన్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సిఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమీషనర్లు అనిసూర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఎఫ్ఓ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ కేటాయించాలి : బీఎస్ఎస్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలానికి 108అంబులెన్స్ తక్షణమే కేటాయించాలని బీఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మగ్గం సుమన్ సోమవారం ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. అంబులెన్స్‌కోసం గతంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలకు పలుమార్లు వినతిపత్రం సమర్పించినా ఇప్పటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు 108అంబులెన్స్ సౌకర్యంలేక పక్క మండలాల నుంచి వచ్చేవరకు వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందని, మాందారి పేట వద్ద జరిగినరోడ్డు ప్రమాదంలో అంబులెన్స్ అందుబాటులో లేక కూలీలు మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, జెడ్పీచైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకొని మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలి కోరారు.

వ్యర్థాల నిర్వహణ పక్కాగా జరగాలి : ఎంపీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామాలలో చెత్త సేకరణతో పాటు వ్యర్థాల నిర్వహణ పక్కాగా జరగాలని అప్పుడే స్వచ్ఛ గ్రామాలుగా మారుతాయని ఆత్మకూర్ ఎంపీపీ సుమలత అన్నారు. స్వచ్ఛభారత్ రెండవ దశలోని లక్ష్యాల సాధనకు ఆత్మకూర్, దామెరమండలాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వి.ఓ. అధ్యక్షురాళ్లు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ సోమవారం నుంచి ప్రారంభమయ్యింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ సుమలత మాట్లాడుతూ దోమలు లేకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలకు అధికారులు సహకరించాలని కోరారు. శిక్షకుడు ,ఎపిఓ కుమారస్వామి మాట్లాడుతూ రాబోయేతరాలు గాలికూడా కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరిగినపుడే సహజ వనరులను భావితరాలకు అందించగలుగుతామని పేర్కొన్నారు. ఎంఇఓ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ రహిత జీవనం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఓడిఎఫ్ ప్లస్ లక్ష్యాలను సాధించేందుకు గ్రామంలోని అన్ని శాఖల ఉద్యోగులు కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి కోరారు. హనుమకొండ డిఎల్పీఓ రవి కుమార్, ఎంపీఓ చేతన్‌రెడ్డి,శిక్షకులు శ్రీనివాస్, ఎస్‌బీఎం ఉద్యోగులు ప్రవీణ్, సంపత్ పాల్గొన్నారు.

బండ ప్రకాష్‌కు బీసీ సంఘం నేతల సన్మానం



నవతెలంగాణ-కాజీపేట

శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైనా బండా ప్రకాశ్‌ని హైదరాబాద్ శాసనమండలి కౌన్సిల్ హాల్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భైరి రవికష్ణ గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాశ్‌కి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి బీసీ సంక్షేమ సంఘం పక్షాన కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, హన్మకొండ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి ఎం.శ్వేత, ఫీల్డ్‌అసిస్టెంట్ ప్రభాకర్, గ్రామస్తులు రఘుపతి, అనిల్, చంద్రమౌళి, బిక్షపతి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



నవతెలంగాణ-నడికూడ

భారతదేశాన మరాఠ సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదురిం చి స్త్రీలను గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు భారతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని ఆరేకుల నడికూడా మండల అధ్యక్షుడు లోకటి నగేష్ అన్నారు. శివాజీ 393 వ జయంతి ఉత్సవాన్ని సోమవారం మండలకేంద్రంలో ఘనంగా గ్రామ అధ్యక్షుడు హెండిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం ప్రతినిధులు లోకటి శ్రీను, మోకిడే రాజు, కుడ్ల రవి,కల్యాన్, తిర్మలరావు, పెద్ద సంజీవరావు, చిన్న సంజీవరావు, సాయికుమార్, చల్లన్నగారి దిలీప్, వంకే లక్మయ్య, సూర్యం, హెండిగే అరవిందే, కౌడగని శ్రీను, బాధరగని శ్రీధర్, హెండిగే రాజు, తోర్నె రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న నిరుద్యోగులకు జాబ్ మేళా

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు ఈనెల 23న ములుగురోడ్ ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ వద్ద నున్న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి అధికారిని ఎం.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఎల్ఎల్‌పీ కంపెనీలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ మేనేజర్ హైదరాబాద్‌నందు పనిచేయుటకు దాదాపు 40ఉద్యోగాలు ఎంపికకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లాఉపాధిఅధికారి తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిప్లొమా, ఐటీఐ డిగ్రీ ,ఎంబీఏ, చదివిన పురుషులు మాత్రమే హాజరు కావాలని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 28 ఏళ్ల లోపు ఉండాలి. ఎంపిక కాబడిన వారికి వేతనం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఇవ్వబడుతాయని, అభ్యర్థులు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడతారని అర్హత ఆసక్తి గల వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపా కార్యాలయం వరంగల్ ప్రభుత్వ బాలుర ఐటిఐ క్యాంపస్ ములుగు క్రాస్‌రోడ్ నందు ఉదయం 11 గంటలకు 23 ఫిబ్రవరి 2023న హాజరు కావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 77993 146 85, 9390393 669లలో సంప్రదించగలరు.

2/94 యాక్టును రద్దుచేయాలి : సీఐటీయూ

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వేయిస్తంభాలగుడి నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర





నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వేయిస్తంభాల గుడి నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌వరకు పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఫిబ్రవరి 12 నుంచి 28 వరకు పాలకుర్తి-పట్నం పాదయాత్ర నిర్వహిస్తుంది. పాదయాత్రకు మద్దతుగా జిల్లాలో ఐదు కిలోమీటర్ల పాదయాత్రను సీఐటీయూ జిల్లా కమిటీ సోమవారం రోజున చేసింది. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది సీఐటీయూ నాయకులు జిల్లా కలెక్టరేట్ ఎదుట అరగంట పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఇచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మూడునెలల బకాయి వేతనాన్ని వారం రోజుల్లో ఇచ్చేవిధంగా చూస్తామని మిగతా డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ సీఐటీయూ నాయకత్వానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నట్లుగానే గ్రామపంచాయతీ కార్మికులకు రూ.16,500 వేతన ఇవ్వాలనియాక్ట్ 2/94ను రద్దుచేసి పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మనెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, వారిని అసిస్టెంట్ కార్యదర్శిగా నియమించి ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని రమేష్ డిమాండ్ చేశారు. జీవో నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి, మల్టీపర్పస్ విధానం ద్వారా నియమించబడిన కార్మికులు చనిపోతే వారి కుటుంబంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని పోస్టు ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5.50 లక్షల ఆర్థిక సహాయం అమలు చేయాలని, దళితబంధు పథకాన్ని పంచాయతీ సిబ్బందికి ప్రాధాన్యత ఇచ్చిఅమలు చేయాలని ఈ సందర్భంగా రమేష్ డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కనీస వేతనం నెలకు రూ.26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచా యతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న, కార్యదర్శి గబ్బెట యాకయ్య , ఎం.భాస్కర్, పి.శంకర్,ఈ.విజయ్‌కుమార్, ఏసోబు , జీ.గీత, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి రూ.5 లక్షలు : ఎంపీ దయాకర్



నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివద్ధికి సహకరిస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్ హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.5లక్షలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు ఎంపీ ద యాకర్‌ను సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివద్ధికి సహకరించాలని ఎంపీ దయాకర్‌ను కోరారు. అలాగే, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరి చిరకాల కోరికైన ఇళ్ల స్థలాలను ప్రభుత్వం నుంచి ఇప్పించేందుకు ఎంపీ కృషి చేయాలన్నారు. ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఎంవోయూ పూర్తయిన బీఎస్ ఎన్ ఎల్ టవర్‌ను తొలగించి, కొత్త భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా ఎంపీని అధ్యక్షుడు వేముల నాగరాజు కోరారు.

ఈ సందర్భంగా ఎంపీ దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదన్నారు. జర్నలిస్టుల సమస్యలపై తనకు అవగాహన ఉందని, తాను సాధారణ స్థాయి నుంచి రెండు సార్లు పార్లమెంట్ సభ్యుడైయ్యేందుకు జర్నలిస్టులసహకారం చాలాఉందన్నారు. వరంగల్ ప్రెస్ క్లబ్ మౌలిక అవసరాలకు వినియోగించుకునేందుకు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.5 లక్షలు తక్షణమే విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రెస్‌క్లబ్ అదనపు భవన నిర్మాణానికి, అభివధికి తనవంతు సాయంగా ప్రతీ సంవత్సరం రూ.5లక్షలు ఎంపీ ల్యాడ్స్ నుంచి విడుదల చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, ప్రెస్ క్లబ్ ఆవరణలో ఎంవోయూ పూర్తయిన బీఎస్ ఎన్ ఎల్ టవర్ ను వెంటనే తొలగించాలని బీఎస్ఎన్ఎల్ జీఎంను ఫోన్ ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్లు గోకారపుశ్యాం, బొడిగె శ్రీను, అల్లం రాజేశ్ వర్మ యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీశ్, దొమ్మాటి శ్రీకాంత్, నయూంపాష, కమటం వేణుగోపాల్, మంచాల రాజు పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు : బాలగంగాధర్ శాస్త్రీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆక్లబ్ ఉపాధ్యక్షుడు బాల గంగాధర్ శాస్త్రి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా192, హనుమకొండ జిల్లా 254 సంయుక్త 8వ సమావేశం కాశిబుగ్గలోని కెవిఎస్ ఫంక్షన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ క్లబ్ వరంగల్ జిల్లా గవర్నర్ కుసుమ లింగమూర్తి ఆధ్వర్యంలో పేదలకు బట్టలు, ఆహారం వస్తువులు అందిస్తూ ఎంతోమంది అభాగ్యులను ఆదుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా గవర్నర్ మండల రవీందర్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానాలు చేపట్టడమే కాకుండా వద్ధులకు అనాధలకు అన్న దానాలు చేస్తూ కొత్త క్లబ్ లను, సభ్యులను పెంచడానికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. గౌరవ అతిథిగా హాజరైన సౌత్ మల్టిపుల్ చైర్మన్ బొజ్జ మధుసూదన్ మాట్లాడుతూ తక్కువ ఫీజుతో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థలో సభ్యత్వం పొందవచ్చునన్నారు. ఈనెల23నుండి విశాఖ పట్నంలో నాలుగు రోజులపాటు జరిగే సౌత్ మల్టిపు ల్, ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కు సభ్యులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ చైర్మన్ రంగు ఆదినారాయణ, మంత్రి లింగమూర్తి, రెంటాల కేశవరెడ్డి, మామిడి ఈశ్వరయ్య, మండల రవీందర్, కుసుమదయాసాగర్, వడిచర్ల లక్ష్మణ్, నాగబెల్లి సదానందం, ఓంకార్, పూర్ణచందర్, శ్రీలత, రాధిక, నల్ల నిలికాంత్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక...

సమావేశానంతరం వరంగల్, హనుమకొండ జిల్లాలకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. వరంగల్ డిస్ట్రిక్ట్ 192 గవర్నర్‌గా చంద్రపలక సామ్యూల్, ఉప గవర్నర్లుగా చిప్ప వెంకటేశ్వర్లు, పెండం మానస, హనుమకొండ డిస్ట్రిక్ట్ 254 గవర్నర్‌గా భూపతి శంకర్, ఉపగవర్నర్లుగా బండ సాయిరెడ్డి, సుంకిశాల సంతోష్‌రావు, గుజ్జారి శ్రీధర్‌బాబులను ఎన్నుకున్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-వరంగల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూజిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. పాలకుర్తి నుంచి గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని పాదయాత్ర చేస్తున్న వాళ్లకు సీఐటీయు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, గ్రామపంచాయతీ జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు, సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్ధ కార్మికులకు రూ.15,600 కారోబార్, బిల్ క లెక్టర్లకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750లు వేతనాలు చెల్లించేం దుకు అసెంబ్లీ సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు.గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న సిబ్బంది వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12741 గ్రామ పంచాయతీలలో 36,500 మంది ఉద్యోగ కార్మికులకు వివిధ కేటగిరీలలో పనిచేస్తున్నారు.

పరిపాలన కోసం 500 జనాభా కి పైగా ఉన్న తండాలను అదనపు సిబ్బంది మౌలిక సదుపాయాల కల్పన నిర్వహణకు బడ్జెట్ ఇవ్వకుండానే గ్రామ పంచాయతీలుగా మారుస్తూ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 2022 సంవత్సరం జనాభా అవసరాలు ప్రకారం కార్మికులను నియమించకపోవడంతో ఇప్పటికే అదనంగా సంవత్సరాలు తరబడి ప్రజలకు సేవలు అందిస్తున్న అదనపు సిబ్బందికి పనికి భద్రత లేకుండా కరువైనాదని అన్నారు. గత నాలుగు నెలలుగా వేతనాలను చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కారోబార్‌లు, బిల్‌కలెక్టర్‌ల ఉద్యోగ భద్రత ప్రశ్నార్థంగా మారిందనీ అన్నారు. పంచాయ తీ కార్మికులకు పర్మినెంట్‌కు అడ్డుగా ఉన్న 2/94 ని రద్దుచేసి అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ 8 ఏళ్లు గడిచిన అమలుకు నోచుకోలేదని అన్నారు. అర్హత కలిగిన కారోబార్ బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ కార్యదర్శిగా నియమించాలి. పెరిగిన నిత్యవసర సరుకులకు ధరలు అనుగుణంగా వేతనాల పెంచాలని కలెక్టర్‌గోపికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, మూడేళ్ల ఉపేందర్, అప్పాజీ, వాజీ,రాధిక,సరిత, దివ్య, లక్ష్మి మహబూబ్, కిరణ్, మురళి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఆర్‌వో వాసుచంద్ర, డీఆర్‌డీఏ పీడీ ఆకవరం శ్రీనివాస్‌లు దరఖాస్తులను తీసుకొని, వీటిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. మొత్తం 84 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చినవి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ కిరణ్ ప్రకాష్, మైనార్టీ సంక్షేమ అధికారి మేన శ్రీను, ఐ అండ్ పిఆర్ ఏ డి లక్ష్మణ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏ డి ప్రభాకర్, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి మాధవి లత, డి డబ్ల్యూ వో సబితా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నమిండ్ల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చెరువు కొమ్ము తండాకు చెందిన దారావత్ వెంకన్నదారావత్‌అనిల్ వీరు ఇద్దరు పాలకుర్తి శివాలయానికి వెళ్ళివస్తుండగా శనివారం తెల్లవారు జామున మూడుగంటల ప్రాంతంలో గుర్తుతెలియని వాహనంఢీకొని మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ విషయం తెలుసుకుని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,నాయకులు బాలాజీ, వీరన్న,రవీందర్,వెంకన్న,యాకుబ్, రాజు, సంపత్, సాయిరాం, మాజీ వార్డు సభ్యులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు కష్టపడి చదువుకుని భవిష్యత్‌లోఉన్నత శిఖరాలను అధిరోహించాలని టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్‌వరంగల్ జిల్లా పర్వతగిరి మండల సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సమ్మయ్య కోరారు. కళాశాలలో సోమవారం ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్, పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుతగా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని కోరారు.అలాగే ఉన్నతస్థానాలుపొంది దేశం గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌ను కలిసిన ఛాంబర్ ప్రతినిధులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయిని హైదరాబాదులో సోమవారం వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి పలుసమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, అడ్తిఅండ్‌కమిషన్ ఏజెంట్స్ అధ్యక్షుడు కటకం పెంటయ్య, అడ్తీసెక్షన్ అధ్యక్షుడు లింగారెడ్డిలు మాట్లాడుతూ వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అడ్తి లైసెన్సుల జారీ, ఆపరాల షట్టర్ల నిర్మాణం, ప్రాథమిక చికిత్స కేంద్ర విస్తరణ, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు గతంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు టాయించిన 35గుంటల స్థలం, బార్దన్ చెల్లింపుల విషయం, తదితర సమస్యలను ఆమె దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదే విధంగా మార్కెట్లో ఇంటిగ్రేటెడ్ వెయిటింగ్ మిషన్లు తగినన్ని కేటాయించి, నెట్వర్క్ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని కోరినట్లు తెలిపారు. తమ సమస్యలను విన్న డైరెక్టర్ నెలరోజుల వ్యవధిలో అన్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

మల్లికార్జున స్వామి దేవస్థానంలో పర్వత వాహన సేవ



నవతెలంగాణ-ఐనవోలు

మల్లికార్జనస్వామి దేవ స్థానంనందు మహాశివరాత్రి ఉత్సవాల చివరిరోజు ఉదయం 8 గంటలకు పర్వత వాహనసేవ గవ్యాంతపూజలు, రుద్రహోమం, చండీహోమం, మగయాత్ర ధ్వజాఆవారోహణ, నిత్యాపాసన, బలిహరణ, పూర్ణాహుతి, ధ్వజారోహన, చూర్ణోత్సవం, వసంతోత్సవం, త్రిశూలస్నానము, అవబృదు. రాత్రికి పవళింపు సేవ, పుష్పోత్సవము ఏకాంత సేవ, వండీత ఆశీర్వచనము, పండితసన్మానము. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు, డీసీసీబీ చైర్మన్ మర్నేని రవీందర్‌రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, అయినవోలు మధుకర్‌శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ, నందనం మధుశర్మ, వేదపారాయణదారులు గట్టు పురుషోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక జోషి, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా


సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు




నవతెలంగాణ-ఆత్మకూర్

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసే కార్యకర్తల నాయకుల కుటుంబాలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన వరికిరాల సాంబయ్య, జన్నారపు ప్రమీల అనారోగ్యంతో మరణించగా చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచ్ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు మతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసారు. మీ కుటుంబాలకు నేను అండగా ఉంటా అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఆత్మకూరు మండల ప్రజలే నా ఊపిరిగా భావించి వారి సేవ చేయడమే నాజీవిత లక్ష్యంగా పెట్టుకున్ననాని అన్నారు. ఇరువైనాలుగు గంటలు అందుబాటులో ఉండి సమాచారం తెలిస్తే చాలు అక్కడికి చేరుకుంటానని అన్నారు. గ్రామగ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన వారికీ అందుబాటులో ఉండి సేవకునిగా సేవ చేస్తానని భరోసా ఇచ్చారు.

ఈ పరామర్శలో జిల్లా ఓబిసి సెల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యా కుమారస్వామి,నియోజకవర్గ ఓబిసి కోఆర్డినేటర్ బయ్యా తిరుపతి,మాజీ సర్పంచ్ సామెల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,అలవాల రవి,బరుపట్ల కిరీట్టి, వెంకటేశ్వర్లు,కాడబోయిన రమేష్,బరుపట్ల అయోధ్య,రాజు,గుండెబోయిన శ్యామ్,సొసైటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి కడబోయిన రవి యాదవ్, ప్రసాద్,లక్ష్మణ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, యూత్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.







స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బీజేపీ నేత నెల్లుట్ల నరసింహారావు మెమోరియల్ తరపున ఆయన కుమారుడు ఎన్ఆర్ఐ ప్రీతం జనగామ మండలం చౌడారం మోడల్ పాఠశాలలో 96 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సోమవారం పంపించారు. ఆయన తరుపున గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కర్ల మనోహర్ రెడ్డి, మారగోని వెంకటేష్, రాచకొండ ప్రవీణ్, రాచకొండ బాలరాజ్, ముక్క విష్ణు, ముక్క స్వామి, యాసారపు యాకుబ్, గ్రామ కార్యదర్శి కన్న రాజు గౌడ్ తదితరులు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత




నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలం మదనాపురం గ్రామం సమీపంలో గల బీర్యల్ తండా లో పేదరికంలో ఉన్న భూక్య ఫుల్ సింగ్ కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఫుల్ సింగ్ కుమార్తె వివాహము ఈనెల 22న ఉండటంతో వెంగంపేట గ్రామ సర్పంచ్ కట్ల భవానీ విష్ణు సహకారంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుక్య, సామ్య, నందా, బాలాజీ, వాల్య, స్థానికులు పాల్గొన్నారు.

యతిరాజారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి


హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్



నవతెలంగాణ-తొర్రూరు

మాజీ మంత్రి స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు విగ్రహాన్ని తొర్రూరు డివిజన్ పరిధిలోని పెద్ద వంగర మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కేంద్రం విశ్రాంతి భవనంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ సమావేశం పెద్దవంగర మండల అధ్యక్షుడు కుమ్మరి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మంగళపల్లి హుస్సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 41 సంవత్సరాల పాటు రాజకీయాల్లో సుదీర్ఘ కాలంగా ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు, ప్రభుత్వ పరంగా సబ్‌స్టేషన్, బస్‌డిపో, కాలేజీల నిర్మాణం చేశారన్నారు. అదేవిధంగా స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో దేవాదాయ, సహకార, గృహ నిర్మాణ శాఖలకు మంత్రిగా పనిచేసి అప్పటి చెన్నూరు, నేటి పాలకుర్తి నియోజకవర్గం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, నిస్వార్థ రాజకీయాలు చేస్తూ ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తయారు చేశారని,అలాంటి మహనీయుడు మన నియోజకవర్గ బిడ్డ అయినందుకు మనం గర్వపడాలని అన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో ఎదుగుతున్న నాయకులకు ఆయన ఒక దిక్సూచిగా ఉంటారన్నారు. స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు విగ్రహాన్ని పెద్దవంగర మండలంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, తెలంగాణ స్టేట్ ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జిల్లా సోషల్ సర్వీస్ అధ్యక్షులు గార వీరస్వామి, మండల అధ్యక్షుడు కొండ్ల ఉమేష్, ఆర్టిఐ సెల్ అధ్యక్షుడు గారే రాజశేఖర్, డివిజన్ కన్స్యూమర్ సెల్ అధ్యక్షులు సతీష్, డివిజన్ కమిటీ సభ్యులు శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు చంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ జర్నలిస్టులకు చేయూత నివ్వాలి : టీడబ్ల్యూజేఏ



నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా పనిచేస్తూ సమాజానికి నిత్యం మేలుకొలుపుతున్న ట్రైబల్ జర్నలిస్టులకు చేయూతనివ్వాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తేజావత్ రవినాయక్, బానోతు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన టిడబ్ల్యూజేఏ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారు మాట్లాడారు. ట్రైబల్ జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ట్రైబల్ జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ జర్నలిజంలో కొనసాగుతున్నారని, ట్రైబల్ జర్నలిస్టులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సంఘం జిల్లా కమిటీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ట్రైబల్ జర్నలిస్టులను రాష్ట్రవ్యాప్తంగా ఏకం చేయడానికి అహర్నిశలుగా కృషి చేస్తున్నామన్నారు. మార్చి5న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభ నిర్వహించడానికి శ్రీకారం చుట్టామన్నారు. మానుకోటలో జరిగే రాష్ట్ర మహాసభలు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ట్రైబల్ జర్నలిస్టులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ట్రైబల్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు పేర్కొన్నారు.సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు అందరూ ఏకమై రాష్ట్ర మహాసభకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్, జిల్లా కోశాధికారి తేజావత్ ప్రమోద్ నాయక్, నాయకులు భూక్య మంగీలాల్ నాయక్, భానోతు నరసింహ నాయక్, లూనావత్ సుమన్ నాయక్, లావుడియా వెంకన్న నాయక్, బోడ గణేష్ నాయక్, బోడ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్




నవతెలంగాణ-దంతాలపల్లి

బీఆర్ఎస్ ఎన్నికల ప్రధాన హామీ అయిన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటికైనా అమలు పరచాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ దంతాలపల్లి మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినప్పటికీ ఎన్నికల ప్రధాన హామీలైన రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి,57 సంవత్సరాలకే వద్ధాప్య పెన్షన్, లాంటి పథకాలను కనీసం అమలు పరచకపోవడం పాలక పార్టీ దివాలా కోరు విధానానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల ప్రధాన హామీలను నెరవేర్చకుండా ఏముఖం పెట్టుకొని ఎన్నికలలో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. దళిత బంధు లాంటి పథకాలు కలెక్టర్ ద్వారా పారదర్శకంగా పేదలకు అందేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామీల అమలు కోసం సీపీఐ పోరాటాల ద్వారా పాలక పార్టీలపై ఒత్తిడి పెంచుతుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు సారయ్య, సోమారపు కృష్ణ, జనార్ధన్, మురళి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సొమ్ము కేంద్రానిది-సోకు రాష్ట్రానిదా

బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచందర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో అమలవుతున్న ప్రతీ సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా సింహభాగాన ఉందని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మాత్రం కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేస్తూ రాజకీయ పబ్బ గడుపుతున్నారని, సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అన్న చందంగా వ్యవహరిస్తున్నారని మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వొద్దిరాజు రామచందర్ రావు ఆరోపించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని భగత్‌నగర్‌లో ప్రజా గోస-బీజేపి భరోసా యాత్రలో బాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ శక్తి కేంద్రం ఇంఛార్జి పరుపాటి రాం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం అధిక శాతం నిధులు మంజూరు చేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా టీమిండియా స్ఫూర్తితో చిత్తశుద్ధి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నియంత్రత్వ, అహంకార పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాకనాటి ధామోధర్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్, గంధంరాజు,మంగళపల్లి యాకయ్య,నూకల నవీన్, శివ, సుబ్రహ్మణ్యం, బూతం నర్సింహులు ,పేర్ల వెంకన్న, పేర్ల తిరుపతి, గంధం వీరయ్య, పవన్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డుల పరిశీలన : ఎంపీఓ అప్సర్ పాషా



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ పంచాయతీలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని మండల పంచాయతీ అధికారి అప్సర్ పాషా అన్నారు. సోమవారం గ్రామంలోని ఓ వ్యక్తి కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. పలు అంశాలపై సర్పంచ్ అల్లం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సజనతో చర్చించారు. రికార్డులను భద్రపరచుకొని రిపోర్టును కలెక్టర్‌కతో పాటుగా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు.

జీపీ కార్మికుల పాదయాత్ర విజయవంతం


భారీగా తరలివచ్చిన జీపీ కార్మికులు - సంఘీభావం ప్రకటించిన కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సమితి



నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ అనుబంధ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో ప్రారంభమైంది. పాదయాత్ర సోమవారం మానుకోట జిల్లా కురవి మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు ప్రారంభించగా ఈ యాత్ర కురవి నుండి జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర సాగిన అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి పున్నమి చందర్‌కి అందజేశారు.ఈ కార్యక్రమానికిముఖ్యాతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికులపట్ల వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తివేసి, తెలంగాణలో అమలవుతున్న పిఆర్‌సి ప్రకారం కార్మికులకి 26వేల రూపాయల కనీస వేతన అమలు చేసి, పిఎఫ్ సదుపాయం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీపి సిబ్బంది పట్ల తెలంగాణ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రతీ రోజు నిద్ర లేవగానే మన ఊరిని, మన పల్లెని పరిశుభ్రంగా ఉంచే ఈ కార్మికులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యనమల కిరణ్, దుడ్డేల రామ్మూర్తి, చీపిరి యాకయ్య, మచ్చా వెంకన్న, సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, మల్లయ్య, వెంకన్న తోటశ్రీనివాస్ బండ్ల అప్పిరెడ్డి, సుధాకర్, అశోక్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తాండ్ర ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్


మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న అధ్యక్షతన జరిగిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతి సభకు ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కామ్రేడ్ కన్నం వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ మరణం పార్టీ, వామపక్ష ప్రజా ఉద్యమాలకు సామాజిక ఉద్యమాలకు తీరని లోటన్నారు. కుమార్ ఒక పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి పాత రంగారెడ్డి జిల్లా మియాపూర్ గ్రామంలో అక్కడి పటేల్ పట్వారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. కంపెనీలలో జరుగుతున్న అన్యాయాన్ని కార్మికులకు తెలియజేసి కార్మిక సంఘాలను పెట్టి యాజమాన్యంతో పోరాటానికి కార్మికులను సిద్ధం చేసిన నాయకుడు కామ్రేడ్ తాండ్ర కుమార్ అన్నారు.కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ త్యాగాలను చూసి సిద్ధాంతాన్ని వంట పెట్టించుకుని ఎందరో అమరవీరుల రక్తతర్పణ తోటి వెలసిన ఎంసిపిఐయూ ఎర్రని జెండాను భుజాన పెట్టుకొని మియాపురం ప్రాంతంలో ప్రభుత్వ భూములలో నిలువ నీడలేని పేదలను చేరదీసి వారికి నిలువ నీడను చూపించిన గొప్ప మానవతవాది తాండ్ర కుమార్ అన్నారు.18 బస్తీలను ఏర్పాటు చేశారని తెలిపారు. అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళులు అర్పించిన వ్యక్తి కామ్రేడ్ తాండ్ర కుమార్ అన్నారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పొలిట్ బ్యూరో సభ్యులుగా పార్టీకి ఎంతో సేవలు అందించిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్‌కి నిజమైన నివాళులు అందించడం అంటే ఈ దేశంలో జరుగుతున్న అవినీతిపై తిరగబడుతూ ప్రజలను ఏకం చేసి ప్రజా ఉద్యమాలను మునుముందుకు తీసుకుపోవాలని, గ్రామాలలో పార్టీని బలేపేతం చేయాలని అప్పుడే తాండ్ర కుమార్ నిజమైన నివాళులు ఇచ్చిన వారిమి అవుతామని వారన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ ప్రజా ఉద్యమాలు నిర్మించి వీరోచితమైన పోరాటాలు నిర్వర్తించినాడని పోలీసు లాఠీలకు పోలీసు కేసులకు సైతం భయపడకుండా పాలకవర్గాల మీద సమరశీల పోరాటాలు నడిపిన త్యాగశీలి మడమతిప్పని పోరాట యోధుడు అని వారన్నారు. ఇట్టి పోరాటాలు చేస్తున్న క్రమంలో అతని మీద పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ఉపయోగించి కేసులు పెట్టి జైలులో పెట్టినారని, పోలీసులు చిత్రహింసలు కూడా పెట్టినారని అయినా గాని వెను తిరగకుండా పోరాటాలు నడిపిన పోరాటయోధుడు అని, అతని స్ఫూర్తితో ఇప్పుడు నిరుపేదలు కార్మికులు రైతులు తమ హక్కుల కొరకు డబుల్ బెడ్ రూమ్‌ల సాధన కొరకు రుణమాఫీల కొరకు సమగ్ర చట్టాల కొరకు ఈ పాలకవర్గాల మీద పోరాటాలకు సంసిద్ధులు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్, మండల కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, దయ్యాల కుమార్, ఏఐసీటీయూ నాయకులు ఉప్పలయ్య వీరన్న, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని నిలవరించడమే కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం

బీఆర్ఎస్‌తో సీట్ల సర్దుబాటు ఆరోపణలు అవాస్తవం

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య




నవతెలంగాణ-గార్ల

కార్మిక చట్టాలను సవరిస్తూ మతోన్మాద, ఫాసిస్టు విధానాలను అవలంభిస్తూ దళితులు, క్రైస్తవులు, ముస్లింలపై దాడులు చేస్తున్న బీజేపీ పార్టీని అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో నిలవరించడమే కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో సోమవారం బొబ్బా ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు బడ్జెట్‌లో నిధులలో కోత విధించారని మండిపడ్డారు. ఆహార సబ్సిడీని ఎత్తివేయడంతో దేశంలో ఆకలి కొరత ఏర్పడుతుందని, ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడి నిరుద్యోగ కొరత పెరుగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మిక హక్కులను కాల రాస్తూ 24 కోడ్ లను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుక వచ్చిన ప్రధాని మోడి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తూ ఎయిర్‌లైన్స్‌ను ప్రయివేట్ పరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక అంబానీతో పాటు కార్పొరేట్ శక్తుల సంపద మూడింతల రెట్టింపు అయిందని,పౌరహక్కులు హరించబడి ప్రజాస్వామ్య వాదులపై దాడులు పెరిగాయని ఆందోళన వెలిబుచ్చారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అయిందని, వివిధ రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలలో అ పార్టీ డిలా పడటమే అందుకు ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో సియం కేసీఆర్ బీఆర్ఎస్ తరపున ఎన్ని సీట్లు గెలుస్తాడో తెలియదు కానీ దేశాన్ని పాలిస్తాను అనడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై రైతాంగం, కార్మికులు, నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారని సీఎం కేసీఆర్ ఇప్పటికీ వరకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే వచ్చే ఎన్నికల వరకు నెట్టు కోచ్చే పరిస్థితి ఉందని అన్నారు. పరిమితంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు పథకాలను కేటాయించి బీఆర్ఎస్ కార్యకర్తలకే అందిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లు బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా చెప్పుకుంటున్నాయని దేశంలోను, రాష్ట్రంలోను బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు ప్రజా పునాదిని నిర్మించు కోవడమే సీపీఎం తక్షణ కర్తవ్యం అన్నారు. బీఆర్ఎస్‌తో సీట్ల సర్దుబాటు పై పత్రికలలో వస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని, బీజేపీ విధానాలను ప్రతిఘటించేందుకే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని, ఎన్నికల సమయంలో మాత్రమే పొత్తు పై నిర్ణయాలు ఉంటాయని నొక్కి వక్కాణించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి స్థానిక పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా, మండల కార్యదర్శులు సాధుల శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, జిల్లా, మండల కమిటీ సభ్యులు కందునూరి కవితా, భూక్య హరి, జి.రాజారావు, కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, సిహెచ్. ఎల్లయ్య, ఎ.సత్యవతి,యం.నాగమణి,బి.లోకేశ్వరావు,సిహెచ్. మౌనిక, టి.రమా, మౌలానా, బాబు, శ్రీను, కే.బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆశయ సాధనకు పునరంకితం అవుదాం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కామ్రేడ్ అవుల మల్లన్న ఆశయ సాధనకు పునరంకితం అవుదామని ఏఐకేఎంఎస్ నేతలు అన్నారు. సోమవారం కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కామ్రేడ్ అవుల మల్లయ్య సంతాప సభ ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సనప పొమ్మయ్య హాజరై మాట్లాడారు.కామ్రేడ్ మల్లన్న అలాంటి ఎంగిలి మెతుకులకు ఆశపడకుండా ఈ ప్రాంతంలో సిపిఎంఎల్ న్యూడెమొక్రసీ జెండాను భుజానికి ఎత్తుకొని తన ఉద్యోగాన్ని, ఉద్యమాన్ని ఏకకాలంలో నడిపించడంలో కేసముద్రంలో కీలక పాత్ర వహించారనేది మన కళ్ళ ముందు కనబడుతున్న విషయమని, మల్లన్న నిబద్ధత కలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, అఖిలభారత రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి కొట్టం అంజయ్య, మండల నాయకులు పరకాల యాకయ్య, ఐఎఫ్‌టియు కేసముద్రం ఏరియా కమిటీ నాయకులు నూకల లింగస్వామి, బట్టు నాగరాజు, బట్టు వెంకన్న, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

మన గ్రోమోర్ బ్లాక్ దందా

- డీలర్లు, రిటైలర్లతో నిర్వాహకులు కుమ్మక్కు
- కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయాలు
- న్యాయం చేయాలని రైతుల వేడుకోలు



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలో ఎరువుల బ్లాక్ దందా జోరుగా సాగుతోంది. డీలర్లు, రిటైలర్లు కుమ్మక్కై, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను నిలువునా దోచుకుంటున్నారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ నిర్వాహకులు, ఓ ఫర్టిలైజర్ దుకాణంతో కుమ్మక్కై, అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తున్నారని పలువుర రైతులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి మన గ్రోమోర్‌లో రూ. 270 విక్రయించాల్సిన యూరియా బస్తాను, మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ షాపుకు రూ. 320లకు వందల సంఖ్యలో ఎరువుల బస్తాలను విక్రయిస్తున్నారు. వారు రైతులకు రూ. 350 విక్రయిస్తూ, రైతుల సొమ్మును కాజేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఎరువుల బ్లాక్ దందా చేస్తున్న, మన గ్రోమోర్ నిర్వాహకుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన రైతులకు గ్రోమోర్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ, మా ఇష్టం ఏం చేస్తారంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. గత పది రోజులుగా ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడుతున్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి, మన గ్రోమోర్ నిర్వాహకులు రైతులు తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు.రైతులు అధికధరలకు ఎరువులను కొనుగోలు చేయలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాగా మండల కేంద్రంలోని ఆ ఫర్టిలైజర్ షాపు ఓ వ్యవసాయ అధికారి సన్నిహితులదని విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు మండలంలోని ఎరువుల దుకాణాలపై తనిఖీలు చేసి, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అధికారులు మన గ్రోమోర్, ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా ఇటీవల పోచంపల్లి గ్రామ పరిధిలోని దేవునిబాయి తండాకు చెందిన గుగులోతు హనుమంతు గ్రామంలోని ఓ ఎరువుల దుకాణం వద్ద కొనుగోలు చేసిన ఎరువుల మందును తన 2 ఎకరాల పొలంలో పిచికారి చేయగా, పొలం ఎండిపోయిన ఘటన వెలుగులోకి రావడం కోసమెరుపు.

ఫర్టిలైజర్ షాప్‌ల తనిఖీ



నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ ఫర్టిలైజర్ షాప్‌లలో సోమవారం తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఎరువులకు సంబంధించిన బిల్లులు, లేకుండా విక్రయాలు జరిపిన, ఎంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయాలు జరిపిన డీలర్ ల పై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది. అదేవిధంగా ప్రతీ రైతుకు ఆధార్ ద్వారా మాత్రమే ఎరువులు అందించాలని, స్టాక్ బోర్డు రోజువారీగా అప్డేట్ చేయాలనీ సూచించడం జరిగింది. డీలర్స్‌కి వ్యవసాయ కార్యాలయంలో సమావేశం నిర్వహించి నిబంధనలను అతిక్రమించిన వారికీ లైసెన్స్ రద్దు అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో దీక్షిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత...

మండలంలోని దంతాలపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి వెంకటేష్‌కు రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం బీఆర్ఎస్ నాయకులు, దాట్ల సర్పంచ్ కొమినేని రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సర్పంచ్ దర్శనాల సుస్మిత రవి, మెట్టు ఏసోబు, చెన్నయ్య, కట్ల మల్లయ్య, తూర్పాటి శ్రీకాంత్, ఈశ్వరమ్మ పస్తం సారమ్మ తదితరులు ఉన్నారు.



సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం


ప్రజా సమస్యలపై సాగిన చర్చ - మండల అభివృద్ధికి సహకరించాలి - ఎంపీపీ అంజయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి గ్రామీణా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో సింగారపు కుమార్,పలు శాఖల అధికారులు పాల్గొన్న సభలో ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులు ప్రశ్నలు లేవనెత్తగా సంబంధిత అధికారులు సమాధానమిచ్చారు. జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ గిరిజనుల, నిరుపేదల భూములకు పట్టాలు లేకపోవడంతో వారు రైతుబంధు, రైతు బీమా, పిఎం కిసాన్ లాంటి పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. అలాగే వెలికట్ట, మాటేడు, మడిపల్లి, ఫతేపురం తదితర గ్రామాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి ప్రభుత్వ పన్ను ఎగవేస్తూ ఒక గుంట రెండు గుంటలు రిజిస్ట్రేషన్ చేస్తూ నాలా పన్ను కట్టకుండా రైతుబంధు లాంటి పథకాలకు లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. వెంచర్లలో గ్రీన్ ల్యాండ్ తీయకుండా, తీసిన వాటిని మళ్లీ అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పై రెవిన్యూ అధికారులు దృష్టి సారించాలని కోరారు.

అమ్మాపురం ఎంపీటీసీ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో రైతులు వరి పంటలకు చీడలు వచ్చి ఇబ్బందులు పడుతుంటే వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు ఇవ్వకుండా ప్రభుత్వ కార్యాలయాల్లోనే సేదతీరుతూ రైతులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఎందుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, విద్యుత్, తాగునీటి సమస్యలపై, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై ప్రజా ప్రతినిధులు మాట్లాడారు.ప్రజా సమస్యలపై తాము ఎన్నిసార్లు ప్రశ్నించినా అధికారులు సమాధానమే చెబుతున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని, మొక్కుబడిగా విధులు నిర్వహిస్తే ఉపేక్షించబోమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని శాఖలకు సంబంధించి చర్చలు, సమస్యల పరిష్కారంపై అంతంతమాత్రంగానే చర్చలు సాగాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయ పరుచుకుంటూ అభివృద్ధి పనుల్లో ముందుకు సాగాలని, అందరూ సహకారం అందించాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య కోరారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులు, అభివృద్ధిలో కీలకంగా నిలిచే అధికారులు సభకు తప్పకుండా హాజరుకావాలని, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేంద్రప్రసాద్, వ్యవసాయ రంగంపై ఏఓ కుమార్ యాదవ్, డాక్టర్ మీరాజ్, వెటర్నరీ డాక్టర్ వెంకన్న, ఎంపీఓ గౌస్, ఉపాధి హామీ పనులపై ఏపీఓ పార్థసారధి, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు డొనుక ఉప్పలయ్య, పల్లె దేవమ్మ, కుంభం సుకన్య, గణేష్, సర్పంచులు శీలం లింగన్న, పందుల యాకయ్య, పాడియా రమేష్, తమ్మడపల్లి సంపత్, పలు అంశాలపై పలు విభాగాల ప్రతినిధులు మాట్లాడారు.



అక్రమ వెంచర్‌లపై తహసీల్దారుకు వినతి

నవతెలంగాణ-గార్ల

మండలంలో 1/70 యాక్ట్ చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా వెలుస్తున్న వెంచర్‌లను తొలగించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గంగావత్ అశోక్ నాయక్ డిమాండ్ చేశారు. ఎజెన్సీ మండలంలో అక్రమంగా వెలుస్తున్న వెంచర్లను తొలగించాలని ఎల్‌హెచ్‌పిఎస్ అధ్వర్యంలో స్థానిక తహశీల్దారు ఈ.రాముకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా వెంచర్‌లు తయారు చేసి అధిక ధరలకు విక్రయించడానికి కొంతమంది గిరిజనేతరులు ప్రయత్నాలు చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు పాల్తీయా రమేష్, భూక్య సురేష్ తదితరులు ఉన్నారు.

తూకయంత్రం బాహూకరణ



నవతెలంగాణ-తొర్రూరు

అంగన్వాడీ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని 15వ వార్డ్ రెండవ అంగన్వాడీ సెంటర్‌కు వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి స్థానిక వార్డు కౌన్సిలర్ కోల్పుల శంకర్ తండ్రి పేరుమీద తూకం యంత్రం బహూకరించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడారు. అంగన్వాడి సెంటర్లను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వేయింగ్ మిషన్ ఉండడం ద్వారా కేంద్రాల్లో స్టాక్ ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. 15వ వార్డ్ కౌన్సిలర్ శంకర్ తూకం యంత్రం అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ గజానంద్, అంగన్వాడీ టీచర్, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని నాంచారి మడూర్ రెవిన్యూ పరిధిలోగల పంట పొలంలో మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి మండలం పాన్యా నాయక్ తండాకు చెందిన జాటోత్ సునీత(35) భర్త రవీందర్ అను మహిళ తన పంట పొలం దగ్గర పడి చనిపోగా మరణం పై అత్త మామ కుటుంబ సభ్యుల పైన అనుమానం ఉందని వారి కారణంగానే చనిపోయిందని మృతురాలి తల్లి ఆంగోతి సుగుణమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ సతీష్ తెలిపారు.

నిబంధనల ప్రకారం నిర్మాణాలు లేకపోతే చర్యలు తప్పవు

కొత్త ఇండ్ల నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ - మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలో నిబంధనల ప్రకారం గృహ నిర్మాణాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని, కొత్త ఇండ్ల నిర్మాణాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు.సోమవారం స్థానిక16వ వార్డులో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. సెటెబ్యాక్ లేకుండా నిర్మిస్తున్న ఇండ్లకునోటీస్ జారీ చేస్తామన్నారు. నోటీస్ ముట్టిన మూడు రోజులలో సెట్ బ్యాక్ కాకపోతే మున్సిపల్ నిబంధనల ప్రకారం సిబ్బందిచే నిర్మాణాలు తొలగించి దానికి అగు ఖర్చులు ఇంటి యజమాని నుండి వసూలు చేస్తామన్నారు. మీకు ఏమైనా ఇబ్బంద్ది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. ఆన్లైన్లో పర్మిషన్ తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలని, ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్, చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరూ నిషేధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సునీల్, రంజిత్, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.







సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం సీఐటీయూ అధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సరం క్యాలెండర్ ను కమిషనర్ ప్రావీణ్య ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో సీటీయూ కోశాధికారి సింగారపుబాబు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జన్ను ప్రకాష్ ,ఉపాధ్యక్షులు మంద దయాకర్,నగెల్లి కుమారస్వామి,కొమ్ము దాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో వాసవి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుతున్న 100 మంది పదవ తరగతి విద్యార్థులకు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ మాదారపు వాణిశ్రీరాజేందర్ ఆర్థిక సహాయంతో ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, క్లబ్ఆర్‌సీ బెలిదెలక్ష్మణ్, జెడ్పీటీసీ శంకర్, క్లబ్ అధ్యక్షుడు చిదర కరంచంద్, క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్, చిదపురవర్ధన్,భాస్కర్, మాదవశంకర్, తదితరులు పాల్గొన్నారు.

లోయలో పడిపోయి 50 గొర్రెలు మృతి

నవతెలంగాణ-శాయంపేట



గొర్రెలను మేత మేపడానికి తీసుకెళ్తుండగా ఒర్రెలో గొర్రెలు జారిపడి ఒకదానిపై ఒకటిపడి 50 గొర్రెలు మృత్యువాతపడిన సంఘ ట న సోమవారం మండలం లోని గోవిందాపూర్ శివారులో చోటుచేసుకుంది. గొర్లకాపర్ల కథనం ప్రకారం పరకాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కిష్టబోయిన ఐలయ్య, ఓదెల ఓదేలు, మోర్రి సుధాకర్‌కు చెందిన 50 గొర్రెలను సోమవారం గొర్రెల కాపరులు మేపుకుంటూ మండలంలోని గోవిందాపూర్ శివారు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో పత్తి చేనులో మేపడానికి గొర్రెల మందను మళ్లించారు. రోడ్డుపక్కనే ఒర్రెను గమనించక గొర్రెలమందను తోలడంతో గొర్రెలు ఒక దానిపై ఒకటిపడి 50గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఈ విషయాన్ని కాపర్లు యజమానులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కిష్టబోయిన ఐలయ్యకి చెందిన 20గొర్రెలు, ఓదెల ఓదెలుకు చెందిన 15గొర్రెలు, మొర్రి సుధాకర్‌కు చెందిన 15 గొర్రెలు మరణించాయి. దీంతో తమకు రూ.3 లక్షలపైగా ఆస్థి నష్టం సంభవించినట్లు బాధితులు పేర్కొన్నారు. 50 గొర్రెలు మృత్యువాత పడ్డాయని సంఘటన తెలియడంతో చుట్టుపక్కల గ్రామాలనుండి ప్రజలు చేరుకున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని గొర్రెల యజమానులు వేడుకున్నారు.

బాధిత కుటుంబాలను బండి పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని దళిత మోర్చా మండల అధ్యక్షుడు గాజుల ఐలయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండిసంజయ్, వారి ఇంటికివెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని, అలాగే మండలంలోని విరణారాయణపూర్ గ్రామంలో, ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయిన ఏబీవీపీ విద్యార్థి వరప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారితోపాటు జిల్లా పార్టీ అధ్యక్షురాలురావు పద్మ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి,చాడ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

23న బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణరాష్ట్రఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 23న భూపాలపల్లి జిల్లా పర్యటనను పురస్కరించు కొని మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించనున్న ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్, డీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న సన్నాక సమావేశానికి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొనాలని ఎంపీపీ కోరారు.

బీజేపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి

నవతెలంగాణ-పర్వతగిరి




తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీ ల్లో కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంపించే 90 శాతం నిధుల తోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు గోపికా రాణి అన్నారు. మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో సోమవారం ప్రజా గోసబిజెపి భరోసా అనే కార్యక్రమంలో భాగంగా చింతనెక్కొండలో కార్నర్ మీటింగ్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపికా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 90 శాతం నిధులు పంపడం జరుగుతుందని, ఈ నిధుల ద్వారానే తెలంగాణలోని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రామాలలో స్మశాన వాటికలు , టాయిలెట్స్, సీసీరోడ్లు, డంపింగ్‌యార్డ్స్, జీపీ భవనాలు, కృషి సంచాయి యోజన పథకం కింద రైతులకు మోటర్లు, వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్ పథకం , రైతులు పండించిన పంట నష్టపరిహారం కోసం ఫసల్ బీమా యోజన, ఇలా అనేక రకాల కేంద్ర ప్రభుత్వం పథకాలు చేపట్టి పేద ప్రజలకు అండగా ఉందని చెప్పారు. ఈ రాష్ట్రంలోభారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ద్వారానే తెలంగాణ అభివద్ధి చెందుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బిజెపి మండల ఇన్చార్జ్ బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, నాయకులు వీరారపు పిచ్చిరెడ్డి, బత్తిని దేవేందర్, బత్తినిజలంధర్, గొల్లపల్లి సంతోష్ కుమార్, గురు బ్రహ్మాచారి, వీరారపు యాకుబ్ రెడ్డి, పిల్లల రాములు, తౌడోజు సాంబయ్య, చెవులపల్లి వీరన్న, రాంగోపాల్‌రావు, నాగేశ్వర్, రామచంద్రావు, కుమార్‌లు పాల్గొన్నారు.

అజర హాస్పిటల్స్‌లో కార్డియాక్ ప్రత్యేక సేవలు

ఉచిత ఓపీ, పేదలకు అందుబాటులో యాంజియోగ్రామ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ములుగు రోడ్డులోని అజర హాస్పిటల్స్‌లో ఉచిత ఓపితో పాటు గొప్ప కార్డియాక్ ఆఫర్లు అందిస్తున్నట్లు ఆసుపత్రి ఎండి డాక్టర్ బండారు శివ సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులకు, మధ్య వయసు వారు కూడా గుండె పోటుకు గురవుతున్నారని 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల వారిలో కూడా ఎక్కువగా స్ట్రెస్ వల్ల గుండె పోటు వస్తున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ గుండెపనితీరును పరిశీలించుకునేందుకు అజర హాస్పిటల్స్ లో ప్రత్యేక తగ్గింపు ఆఫర్లను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. 'హెల్తీ హర్ట్ హెల్తీ ఫ్యూచర్' పేరుతో అందిస్తున్న ఈ ఆఫర్లను ప్రజలు మార్చి 31 వరకు వినియోగించుకోవచ్చునని తెలిపారు. ప్యాకేజీలలో బాగంగా కార్డియాక్ కన్సల్టేషన్, ఈసీజీ, 2డి ఎకో కార్డియాక్, టిఎంటీ పరీక్షలను 50 శాతం ప్రత్యేక తగ్గింపుతో అందిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్‌లు 0870-2959555, 0870-2950555, 9391009701/2 లలో సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



రోడ్డు ప్రమాదంలో వద్దుడికి గాయాలైన ఘటన సోమవారం హసన్‌పర్తి పెద్దచెరువు కట్ట సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం హసన్‌పర్తికి చెందిన జన్ను లింగయ్య హసన్‌పర్తి పెద్ద చెరువు కట్ట శివారు నుంచి బస్టాండుకు నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ వైపు నుండి హనుమకొండ వస్తున్న ద్విచక్ర వాహనం వెనక నుండి వేగంగా ఢీకొంది. దీంతో లింగయ్య కుడికాలు విరగడంతో స్థానికులు ఫోన్ ద్వారా 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో సిబ్బంది అరుణ్, సంజీవ్ లు ఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ బాధితుడిని మెరుగైన చికిత్స కోసం నగరంలోని ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పన్యానాయక్ తండాలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



- కుటుంబ సభ్యులపై అనుమానం వ్యక్తం..
- ఒంటరైన మృతురాలి కూతురు రోజా
- ముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

సమాజంలో గౌరవంగా జీవించాలనే సంకల్పంతో మగతోడు లేని జీవితంతో కన్న బిడ్డను అపురూపంగా చూసుకుంటూ కార్పొరేట్ స్కూల్లో చదివిస్తూ వ్యవసాయం చేసుకుంటున్నా మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయపర్తి ఎస్సై బండారి రాజు, తొర్రూరు ఎస్సై సతీష్ బాబు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పన్యా నాయక్‌తండాగ్రామానికి చెందిన ఆంగోదు సుగుణ మ్మ బిక్షం రెండవ కుమార్తె సునీత (35) అదే తండాకు చెందిన జాటోత్ స్వామి ,ముత్తమ్మల కుమారుడు రవీందర్‌కు ఇచ్చి వివాహం చేశారు. అనిత రవీందర్ దాంపత్య జీవితంలో కూతురు రోజాకు జన్మనిచ్చారు. జీవితం సాఫీగా సాగుతున్న తరుణంలో రోజాకు రెండేళ్ల వయసులో రవీందర్‌రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తదుపరి సునీత తల్లిగారి ఇంటి దగ్గరే ఉంటూ కూతురు బాగోగులు చూసుకుంటూ తొర్రూరులోని ఒక కార్పొరేట్ స్కూల్లో చదివిస్తూ బతుకు బండినిలాగిస్తుంది. గత సంవత్సరం నుండి అత్తగారి ఇంటి వద్ద ఉంటూ తన భర్త వాటాకు వచ్చిన రెండు ఎకరాల పొలంలో వరిపంట సాగు చేస్తుంది. గత ఆదివారం ఉదయం 8:30 గంటల సమయంలో తొర్రూరు మండలం మడూరు గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళింది. సాయంకాలం ఎంతకు సునీత ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు.

సోమవారం తెల్లవారుజామున సునీత వ్యవసాయం చేస్తున్న పొలం వద్ద విద్యుత్ స్తంభం ప్రక్కన విగత జీవిగా కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించినట్లు వివరించారు. ఘటన స్థలంలో పెట్రోల్, డీజిల్ బాటిల్లు ఉన్నాయని మృతురాలి కన్ను, శరీరంపై గాయాలు, విద్యుత్ షాక్ గాట్లు ఉన్నట్లు తెలిపారు. సునీత అత్తగారి కుటుంబ సభ్యులే హత్య చేశారనే అనుమానం ఉన్నట్లుగా మృతురాలి తల్లి సుగుణమ్మ తెలుపుతూ ఫిర్యాదు చేశారని. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

విధులకు హాజరుకాని హాస్టల్ వార్డెన్‌లను సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్స్ విధులకు రెగ్యులర్‌గా హాజరుకాని వార్డెన్‌లను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో ఉన్న హాస్టల్స్‌కి రెగ్యులర్‌గా వార్డెన్స్ విధులకు హాజరు కావడంలేదన్నారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. సమస్యలను తెలుసుకుందామని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల దగ్గరికి వెళ్తే విద్యార్థులను వార్డెన్స్ బెదిరిస్తున్నారన్నారు. విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కొన్ని గర్ల్స్‌హాస్టల్స్‌లలో వాచ్ మెన్స్ కూడా లేరని, హాస్టల్లో పందులు చొరబడి విచ్చలవిడిగా తిరుగుతున్నాయి అన్నారు. ఎవరైతే విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో వారిని గుర్తించి వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మూల వేణు, గణేష్‌లుపాల్గొన్నారు.

ప్రతీ డ్రైవర్ లైసెన్స్‌లు కలిగి ఉండాలి : డీటీసీవో పురుషోత్తం



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి ఆటో డ్రైవర్ అన్ని లైసెన్సులు కలిగి ఉండాలని హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం ఆదర్శ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు డిటీసీఓ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగాకలిసిపుష్పగుచ్ఛంఅందజేశారు. ఈ సందర్భంగా లైసెన్సులు లేని ఆటో డ్రైవర్లకు లైసెన్సులు ఇవ్వాల ని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డిటీసీఓ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంఘంలో ఎంతమంది లైసెన్సులేని డ్రైవర్లు ఉన్నారో వారికి లైసెన్సులు అందజేస్తా మని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని అనుమతులు కలిగిన లైసెన్సులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధ్యక్షులు కస్తూరి రవి, ఉపాధ్యక్షులు పోలేపల్లి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిపోలేపల్లి సాంబయ్యలు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీలకు అన్నిరంగాల్లో కేంద్రం ప్రాధాన్యత

బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

అన్నిరంగాల్లో దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు అందులో ఎస్సీ,ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బూత్ 201,202,203, డీసీ తండా శక్తి కేంద్రంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ గుగులోత్ వినోద్ అధ్యక్షతన పట్టణ అధ్యక్షులు చీటూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీశాసన సభ్యులు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు,నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో మునుపెన్నడూ లేనివిధంగా పేద సామాన్య ప్రజల అవసరాల నిమిత్తం ఎన్నో ప్రయోజనకరమైన పథకాలు ప్రవేశపెడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలపాలన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన ప్రాధాన్యత వేరే ఇతర ఏ పార్టీలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అలాగే తెలంగాణాలో గిరిజన యూనివర్సిటీకిల స్థాపనకు కేంద్రప్రభుత్వం అనుకూలంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి స్పందన లేకుండా గిరిజనులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతీ సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీకి రాబోయే ఎన్నికలలో ఒక్క అవకాశం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట రూరల్ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, పట్టణ మాజి అధ్యక్షులు కొండేటి సత్యం,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు,జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు రాధిక, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఐత రవి, దేవేందర్, తేజనాయక్, యాకుబ్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తాం

రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడోకు భారీగా కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చీఫ్ రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర వరంగల్ పశ్చిమ నియోజ కవర్గంలో జోష్‌గా సాగింది. కాజీపేటదర్గాలో ప్రత్యేక పూజల అనంతరం సుబేదారిలో లా కాలేజీ నుంచి యాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. రేవంత్ వెంట అడుగులో అడుగు వేసి హన్మకొండ చౌరస్తా వరకు నడిచారు. ఇక సభ సందర్భంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విరుచుకపడ్డారు. పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ లో అంతర్గతపోరు వెలుగు చూసింది. నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి మధ్య ఉన్న ఫ్లెక్సీవార్ రోడ్డున పడింది. అయితే చివరినిమిషంలో నాయిని తన పంతాన్ని నెగ్గించుకున్నారు. ర్యాలీలో, సభలో జంగా రాఘవరెడ్డి లేకుండా చూసుకున్నారు. ఫంక్షన్‌హాల్ పర్మిషన్ రద్దు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే అధికారులను పంపించారని హన్మకొండ, వరంగల్ జిల్లాల ఇన్‌చార్జ్ నాయిని రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. పశ్చిమ నియోజకవర్గంలో కుల్లుకుతంత్రాలు జరుగుతున్నాయన్నారు.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. వినయ్ భాస్కర్ ఒక్క ఇల్లు ఇచ్చినా రాజకీయ సన్యాసం తీసు కుంటానని హన్మకొండ జిల్లాకాంగ్రెస్ ఇంచార్జీ నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు. ఓరుగల్లు జిల్లాలోని 11 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రూ.వెయ్యి కోట్లకు తక్కువగా లేదని ఆరోపించారు. భూములను కబ్జా చేస్తున్న చిన్న చిన్న చేపలను కాదు.. ఎమ్మెల్యే తిమింగలాను పట్టుకోవాలని సీపీని నాయిని కోరారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి ఈసారి నేనే బరిలో ఉంటానని నాయిని రాజేందర్‌రెడ్డి ప్రకటించారు. ఈయాత్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

దోపిడి వర్గాలపై రాజీలేని పోరాట వీరుడు తాండ్ర కుమార్

ఎంసీపీఐయూ వరంగల్ నగర కార్యదర్శి గడ్డం నాగార్జున



వరంగల్ : మతోన్మాద ఫాసిస్టు దోపిడి వర్గాలపై రాజులేని పోరాటం చేసిన వీరుడు కామ్రేడ్ తాండ్ర కుమార్ అని ఎంసీపీఐయూ వరంగల్ నగర కార్యదర్శి గడ్డం నాగార్జున కొనియాడారు. సోమవారం ఓంకార్ భవన్ లో వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి గడ్డం నాగార్జున, నగర సహాయ కార్యదర్శి సుంచు జ గదీశ్వర్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి లు పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి నగర కమిటీ సభ్యులు ఐతమ్ నగేష్, రాయినే నీలయ్య, జట్ట బోయిన నరసయ్య, యాకమ్మ జైరాం కాజా పార్వతి కళ్యాణి అశ్విని జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి పుత్రికకు సహాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన ఓ విద్యార్థిని నిట్‌లో మంచి ర్యాంకు సాధించింది. మెడిసిన్ చేయాలనే కోరిక ఉన్నప్పటికీ పేదరికం కారణంగా డెంటల్ కోర్సులో చేరింది. విద్యార్థిని కుటుంబ స్థితిని తెలుసుకున్న ఓ నాయకుడు సోమవారం ఆమెకు సహాయం అందించారు. కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన గోవిందుల బిక్షపతి, ఉమాదేవిల కుమార్తె పూజిత కాశిబుగ్గలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించారు, ఇంటర్ తెలంగాణ రెసిడెన్షియల్ కాలేజ్‌లో చదివి నీట్‌రాసి మంచి ర్యాంకు తెచ్చుకున్నారు. కానీ పేదరికం కారణంగా మెడిసిన్ లో కాకుండా డెంటల్‌లో జాయిన్ అయ్యారు. విద్యార్థిని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న బిజెపి నాయకుడు వన్నాల వెంకటరమణ సోమవారం కాశిబుగ్గలోని పూజిత ఇంటికిచేరుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మొదటిసంవత్సరనికి అవసరమైన బుక్స్ ఇతర స్టేషనరీ వస్తువులు పూజితకు అందించారు. డెంటల్ విద్య పూర్తయ్యే వరకు బుక్స్ ఇతర స్టేషనరీ వస్తువులు అందిస్తానని పూజితకుహామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి 20వ డివిజన్ అధ్యక్షుడు సుతారి గోపి, నాయకులు అపురూప రజనీష్, ఆడెపు వెంకటేష్, చింతం రాజు తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన్‌కు ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గెజిటెడ్ లైబ్రేరియన్, సామాజిక కవి కందగట్ల జనార్ధన్ కళారంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డును ప్రధానం చేశారు. హైదరా బాదులోని రవీంద్రభారతిలో విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాల నుండి 70 మందిని ఎంపిక చేయగా, అందులో జనార్ధన్ ఎంపికయ్యారు. ప్రముఖ సినీ హీరోరాజ్‌కాంత్, విశిష్ట అతిధులు డాక్టర్ అనిత మోహన్ దాస్, మంజుల గౌర్, డాక్టర్ హనుమంతరావు, ట్రస్ట్‌చైర్మన్ హనుమాన్ల నాగరాజు, సభాధ్యక్షులు టీవీ అశోక్‌కుమార్, దాసి శివదేవ్, ప్రముఖ గాయకులు ప్రణయ్‌కుమార్, శేషభారతి, డాక్టర్ పగిడపాటి రాజు, ట్రస్టు సభ్యులు జనార్ధన్ ను శాలువాతో సత్కరించి షీల్డ్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



విద్యార్థులను ఉద్యోగ అవకాశాలను పొందడానికి వారిలోని నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి అన్నారు. వడ్డేపల్లి హనుమకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈనెల 20 నుండి 25వరకు డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ (టిఎస్‌కేసి) ఆధ్వర్యంలో మహేంద్ర ప్రైడ్ ద్వారా ఉద్యోగ సముపార్జనకు కావలసిన నైపుణ్యాలను అభివృద్ధి పరిచే రెండవ బ్యాచ్‌కి శిక్షణ కార్యక్రమాన్ని కళాశాలలో ప్రారంభించినట్లుపేర్కొన్నారు. విద్యార్థులు ఉద్యోగార్థమై తప్పకుండా ఈ నైపుణ్యాలను పెంపొందించుకొని కళాశాల ప్రతిష్ట ను ఇంకా పెంచాలని సూచించారు. 45 మంది డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లను కూడా పొందనున్నారు. ఈ శిక్షణ కాలంలో విద్యార్థులకు కంప్యూటర్ సంబంధిత నైపుణ్యాలు, ఆంగ్లభాష నైపుణ్యాలు, ఆలోచనలను సృజనాత్మకంగా మలుచుకునేతీరు, బృందచర్చలోపాల్గొనే విధానం, న్యూమరికల్ ఎబిలిటీ, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవానే అంశాలపై నేర్పిస్తారన్నారు. మహేంద్ర సంస్థ తరఫున శివరంజన్ శిక్షణను ఇవ్వగా కళాశాల టాస్క్ ఇంచార్జ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఫాతిమా, టీఎస్ కేసి మెంటర్ మహమ్మద్. రఫీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కరెంట్ కష్టాలా..?



నవతెలంగాణ-గీసుగొండ(ఆత్మకూర్)

పోరాడి తెచ్చుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో రైతులకు కరెంట్ అందగా పంటలు ఎండిపోతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులపై కనికరం లేకుండా కఠినంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం మండలంలోని ఎలుకుర్తిలో మండల వ్యవసాయ అధికారిని రైతులతో కలిసి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికే వెన్నుముక అయినా రైతులు కెసిఆర్ పాలనలో సమయానికి కరెంటు,ఎరువులు, సబ్సిడీలు అందక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ,నాణ్యమైన విద్యుత్, అందజేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాములోరి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

నాలుగు రోజుల పాటు ఉత్సవాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని ఆర్‌టీసీ కాలనీలో మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు సీతాలక్ష్మణహనుమత్ సమేత సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీరామ సేవా సమితి సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం 5 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం,సాయంత్రం 6గంటలకు విశ్వక్‌సేన ఆరాధన అంకురార్పణ, మృత్యుంగ్రమణము, రక్షా బంధనము, తీర్థప్రసాద గోష్టి, బుధవారం ఉదయం 8 గంటలకు బాలబోగము, యాగ శాలల ద్వార తోరణ, ధ్వజ కుంబారాధన, చతుస్థానార్చన, హోమము, ఉదయం 10.30 గంటలకు ఉత్సవమూర్తులకు జలాధివాసము, మధ్యాహ్నం నిత్యపూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్ర 5.30 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, యాగశాలలో చతుస్థానార్చన, హోమము, రాత్రి 7 గంటలకు ఉత్సవమూర్తులకు ధాన్యాధివాసము, నిత్యపూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్టి, గురువారం ఉదయం 8 గంటలకు బాలబోగము, యాగశాలలో చతుస్థానార్చన, ఉత్సవమూర్తులకు ఫల, పుష్ప అదివాసము, మధ్యాహ్నం 12 గంటలకు నిత్యపూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్టి, సాయంత్ర 5.30 గంటలకు విష్ణుసహస్రనామార్చన పారాయణము, యాగశాలలో చతుస్థానార్చన, హోమము, రాత్రి 7 గంటలకు ఉత్సవమూర్తులకు శయ్యాదివాసము, నిత్యపూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్టి, శుక్రవారం ఉదయం 6 గంటలకు బాలబోగము, యాగశాలలో హెూమము, ఉదయమ 7.30 గంటలకు మహాపూర్ణాహుతి, ఉదయం 8.24 గంటలకు ఉత్సవమూర్తుల ప్రతిష్టాపన, మధ్యాహ్నం 12 గంటలకు శాంతి కళ్యాణము, ఆరగింపు తీర్థప్రసాద గోష్టి నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నాలుగు రోజుల పాటు జరిగే మహెూత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంఠమహేశ్వర స్వామి గుడికి లక్ష పదివేల రూపాయల విరాళం



నవతెలంగాణ-దేవరుప్పుల

ఆధ్యాత్మిక చింతనతోనే మానవాళికి మనశ్శాంతి నెలకొంటుందని బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్‌ని సోమవారం పెద్దమడూరులోని తన స్వగృహంలో కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ గుడి నిర్మాణానికి లక్ష పది వేల రూపాయల నగదు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను కోలుకొండ గ్రామ గౌడ కులస్తులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారుపోతుల అశోక్ గౌడ్ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ బబ్బూరి నాగరాజు గౌడ్ కారిపోతుల సత్తయ్య గౌడ్ నాయకపు శేఖర్ గౌడ్ కోలుకొండ గౌడ కులస్తులు యమగానీ నాగయ్య, యమగాని ఎల్లయ్య, కన్న రవి, కన్న సత్తయ్య పాల్గొన్నారు.



నేనున్నానంటూ పేదలకు అండగా నిలిచే బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

సేవ చేయడంలోనే సంతృప్తి కలుగుతుందని బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఇటీవల బడుగు బలహీన వర్గాలకు చేయూత అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అన్నా అంటే నేనున్నానని భరోసా కల్పిస్తున్నాడు. ఆదివారం మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన నాగటి బాలకృష్ణ తన వివాహ మహోత్సవానికి రావాలని ఆహ్వానించగా వెంటనే స్పందించి తన వివాహానికి అయ్యే భోజన ఖర్చును మొత్తాన్ని నగదు రూపంలో అందజేసి ఆదర్శంగా నిలిచాడు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇలాగే తనకు తోచిన విధంగా పలు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నీర్మాల మేడ వెంకటేష్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, బబ్బూరి నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు : స్రవంతి

నవతెలంగాణ-పెద్దవంగర

సమాజంలో కేవలం చదువుతోనే ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి అన్నారు. సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనికోరారు.ప్రణాళికతో చదువుకుని భవిష్యత్తులో మంచిస్థానాల్లో నిలబడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, సైదమ్మ, శ్రీలత, సంధ్యారాణి, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే పాఠశాలను తనిఖీ చేసిన బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి వెంటకేష్




నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మరి మిట్ట గ్రామంలో జ్యోతిరావు పూలేబాలికల గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేష్, కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు, వరంగల్ ఆర్‌సిఓ రాంరెడ్డిలు సోమవారం సాయంకాలం సందర్శించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులతో మాట్లాడారు. పదవ తరగతిలో మొదటి బ్యాచ్ కనుక మంచి ఫలితాలు సాధించి బీసీ వెల్ఫేర్‌కు పేరు సాధించి పెట్టాలని సూచించారు. గురుకుల పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల బోధన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎద్దుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు తనిఖీ సందర్భంలో ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

వివాహిత అదృశ్యం - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల



వివాహిత అదృశ్యం పై కేసు నమోదు అయిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం కొత్త పోచారం గ్రామానికి పోన్నెకంటి వెంకటలక్ష్మీ అనే వివాహిత గత రెండు రోజుల నుండి కనబడుట లేదని భర్త పొన్నెకంటి రామకృష్ణ స్థానిక పోలీసు స్టేషనులో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

ప్రతిపక్షాలకు పని లేకుండా కేసీఆర్ పాలన

ఈనెల 27న వేలేరుకు కేటీఆర్ రాక

ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ డెస్క్

ప్రతిపక్షాలకు పని లేకుండా, సీఎం కేసీఆర్ పాలనలో ప్రజా అవసరాలు పరిష్కరించబడుతున్నాయని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. సోమవారం నియోజక వర్గకేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రజా యోగ్యమైన పాలన వ్యవస్థలో 10యేండ్ల నుంచి ప్రతిపక్షాలు నేలమట్టం అయ్యాయని అన్నారు. పార్టీ బలోపేతం, ప్రజలమద్దతు పొందేందుకు, పోరాటాలు చేస్తూ, కార్యాచరణ ఉంటుందన్నారు. పాదయాత్రలు చేసే నాయకులు కేవలం నియోజక వర్గ ఎమ్మెల్యేలను తిట్టేపనిగా మాత్రమే యాత్రలు సాగిస్తున్నారని ఆరోపించారు. అక్షయపాత్రలా అన్ని వర్గాల ప్రజలు మేలు కోసం రాష్ట్రంలో ప్రభుత్వం నడుస్తోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు అమలు చేస్తూ, దేశానికి ఐకాన్‌గా గుర్తింపు పొందారని, దేశంలో బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని, ప్రజలే దేశానికి నూతన గుణాత్మక మర్పుకై కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ప్రతీపక్షాలు గాయి గత్తర చేయాలని చూసినా కేసీఆర్ మొక్కవోని ధైర్యంతో పాలన సాగిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజల తీర్పు రెఫరెండం కోసం కట్టుబడి ఉండాలని, ప్రజల మేలు కోసం పోటీ పడదామన్నారు. నియోజక వర్గం మరో కోనసీమను తలపిస్తుందని, మెట్ట ప్రాంతంలో సాగునీరు అందించడంలో ఫేస్ 1,2లో భాగంగా 133కోట్లు మంజూరైందని, థర్డ్ ఫేజ్ కూడా రాబోతుందని, ఈనెల 27న కేటీఆర్ వేలేరు కూడలి శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని అన్నారు. జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ పగటి వేశగాల్లలా ఇష్టా రీతిన బీఆర్ఎస్ నాయకులపై, ప్రజా ప్రతినిధులపై విమర్శలు చేస్తున్న క్రమంలో జిల్లా కేంద్ర వేదికగా తగు వివరణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాం గ్రెస్ పార్టీ పీసీసీగా మరిచి, తెలుగు దేశం పార్టీ ఎజెంటుగా వ్యవహరిస్తున్న తీరుపై మండి పడ్డారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకుల విమర్శించే హక్కు రేవంత్ రెడ్డికి లేదన్నారు. క్లారిటీ లేని మాటలు మాట్లాడుతున్నారని, ప్రజా హితమైన పాలనకేవలం 8యేండ్లలో జరిగిందన్నారు. దొంగ పాదయాత్రలు చేస్తూ అవాకులు చవాకులు వాగుతుంటే చూస్తూ ఊరుకోమని కబర్ధార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, శ్రీరాములు, అజయ్ రెడ్డి, ఎల్లా గౌడ్, రంగు రమేష్, పెంతల రాజ్ కుమార్, ఎల్లా గౌడ్, హరీష్, ప్రసాద్, గుండె మల్లేష్, గాదె రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నియోజక వర్గ మహిళా అధికార ప్రతినిధిగా పావని

నవతెలంగాణ-జఫర్‌గడ్



బీఆర్ఎస్ నియోజక వర్గ మహిళా అధికార ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన నాగపూరి పావని నియమించినట్లు మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన పై నమ్మకంతో పదవిని అప్పగించిందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పదవీ రావడంతో పార్టీ కార్యకలాపాలపై మరింత బాధ్యత పెరిగిందని, సహకరించిన స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఉన్నతికి కష్టపడతానని అన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-దేవరుప్పుల

ఉమ్మడి వరంగల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో శ్రీ సాయి ప్రశాంతి విద్యాని కేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను గెలుపొందారు. జిల్లా స్థాయిలో లయన్స్ క్లబ్ వారు మార్గం ప్రేమలత స్మారక క్విజు పోటీల్లో భాగంగా బిర్లా ఓపెన్ స్కూల్ వరంగల్‌లో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి ఫైనల్ క్విజ్ పోటీల్లో శ్రీసాయి ప్రశాంతి విధ్యానికేతన్ విధ్యార్థులు కైవసం చేసుకున్నారు. మొదటి స్థానంలో నిలిచిన ఎన్. మనీషా (10వ తరగతి), టి.హాసిని (9వ తరగతి), ఎ.అక్షయ (8వ తరగతి) విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మొదటి బహుమతి జ్ఞాపికతో పాటు 12వేల రూపాయల నగదును గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాంటెండెంట్ తోటకూరి పాండుకృష్ణ, ఉపాధ్యాయులు ఖలీల్, మొలుగురి రవి, మహేష్ తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

బియ్యం అందజేత



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన మోర గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు, వారి తమ్ముడు దుండి సైదులు కలిసి మోర గౌరమ్మ కుటుంబనికి క్వింటా బియ్యంను వారి తండ్రి దుండి వీరస్వామి జ్ఞాపకార్థంగా సోమవారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిదానపురం గ్రామ ఉప సర్పంచ్ దుండి ఐలయ్య, కాగు పెంటయ్య, దుండి పెద్ద అయిలయ్య, కాగు నాగరాజు, సమ్మయ్య, వెంకన్న, కాగు మురళి, దుండి ప్రవీణ్, మోర్ ఉపేందర్, రమేష్, మోర రమేష్, మోర అనిల్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి : అల్లం ప్రదీప్ రెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్దరెడ్డి పై స్థానిక బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగతగా విమర్శలు మానుకోవాలని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. మండలంలోని భార్గవి గార్డెన్స్‌లో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ముందుగా హాథ్ సే హాథ్ జోడో యాత్ర పాలకుర్తి నియోజకవర్గంలో భారీగా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కదలివచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యాత్రకు వచ్చిన ప్రజాధారణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని అన్నారు. స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలోని ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తే తాము రాజకీయాలోంచి తప్పుకుంటామని, పాలకుర్తి నియోజక వర్గంలో రేవంత్ రెడ్డి కాదు సామాన్య కార్యకర్తను నియోజకవర్గంలో నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గడిపల్లి యాకయ్య, ఇప్ప వీరారెడ్డి, సైదులు రెడ్డి, కాసాని ఎర్రయ్య, ఆకుల సోమనర్సయ్య, కడబోయిన వెంకన్న, కొత్త రామ్ రెడ్డి, చింతల రవీందర్ రెడ్డి, కాడబోయిన రాజు, కాడబోయిన గణేష్, ఎండి.గుంశావలి, బానోతు భాస్కర్, గుగులోతు నరేందర్, తోటకూరి రమేష్, ఇనుముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దేవరుప్పుల





శ్రమశక్తి మహా మేస్త్రి అవార్డు గ్రహీత భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామెర్ల ఐలన్న ఆదేశాల మేరకు కార్మిక రత్న జాతీయ అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ మధు, శ్రామిక రత్న అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, శ్రామిక రత్న అవార్డు గ్రహీత జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు, దేవరుప్పుల మండల ఇంచార్జ్ కొమ్మగళ్ళ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బలుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కమిటీని సోమవారం స్థానిక అక్షర గార్డెన్స్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మొలుగూరి సోమయ్య,ప్రధాన కార్యదర్శి రాపాక యాదగిరి, కోశాధికారిగా పాలడుగు యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఇనుముల శ్రీను, పులిగిల్ల శోభన్ బాబు, మునుపాటి బుగ్గయ్య, కార్యదర్శిగా బల్ల వెంకన్న, మాచర్ల యాదగిరి, అబ్దుల్, ప్రచార కార్యదర్శులుగా ఎడవల్లి శేఖర్, వేల్పుల ఐలయ్య, మేడ యాకయ్య, కార్యవర్గ సభ్యులుగా మైల పరశురాములు, మేడారపు నరసయ్య, గుర్రం కొమురయ్య, అయ్యవారు రాములు, వంగాల వీరయ్య, నల్ల ఎల్లయ్య, లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వం గూడు కట్టే కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తలేదని రాష్ట్రంలో ప్రతి వర్గానికి పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారు కానీ చెమటోడ్చి కష్టపడి ఇండ్లు నిర్మించే కార్మికులకు మాత్రం పెన్షన్ సౌకర్యం కల్పిస్తాలేదని, 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇండ్లు నిర్మించే క్రమంలో సంబంధిత కార్మిక పనులు చేసే ఎంతోమంది కార్మికులు ప్రమాదవశాత్తు మత్యువాత పడుతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని 2003 సంవత్సరం నుండి మా కార్మిక సంఘం సమస్యలు తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఇకనైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి మా కార్మికులను పట్టించుకోని మాకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా అ సంఘం నూతన అధ్యక్షుడు మొల్గూరి సోమన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల నుండి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ జనగామ జిల్లా కన్వీనర్‌గా మసూద్ నియామకం

నవతెలంగాణ-బచ్చన్నపేట




బచ్చన్నపేట మండలం అలింపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మసూద్‌ను జనగామ జిల్లా కన్వీనర్‌గా నియామకం చేసినట్లు ఆర్టీఐ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జి.ముత్తు ఉత్తర్వులు జారీ చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసినటువంటి డాక్టర్ కూడెల్లి ప్రవీణ్ కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ కూడా సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా కావలసిన సమాచారాన్ని అధికారుల నుండి ఏ విధంగా తీసుకోవాలో అని తెలుసుకుంటూ దానిలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించే విధంగా ఉండాలని అన్నారు. ఎవరికైనా సమాచార హక్కు చట్టం సందేహాలను లేక ఫిర్యాదులను ఇవ్వాలి అనుకుంటే ఆర్టీఐఅసోసియేషన్. కామ్ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు.

నవతెలంగాణ

7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

మంగళవారం 21 ఫిబ్రవరి 2023





కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం శ్రీ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్గాఅంబటిపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాసరావు ఎంపిక పట్ల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పట్టి వెంకట్ స్వామి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంపికకు సహకరించినలి జెడ్పీ చైర్మన్, నియోజక వర్గ ఇన్చార్జి పుట్ట మధుకు, భూపాలపల్లి జెడ్పి చైర్పర్సన్ జక్కు శ్రీహర్షనికి, మండల స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

పేరుకే 'బ్లాక్ బెర్రీ'..

ఆహ్లాదానికి నోచుకోని సందర్శకులు... ఉన్నది ఇద్దరే సిబ్బంది.. వేతనాలు కరువు...



నవతెలంగాణ-గోవిందరావుపేట

పేరు పెద్ద ఊరు దిబ్బ అన్న చందంగా మారింది ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పరిధి పస్రా-తాడ్వాయి మండలం మధ్య 163వ జాతీయ రహదారి వెంట ఏర్పాటు చేసిన బ్లాక్ బెర్రీ ఐస్లాండ్ పరిస్థితి. దీనిని పర్యాటకులను ఆహ్లాద పరిచేందుకు తయారు చేసినట్లు గొప్పలు చెప్పారు. కానీ, అందులో ఆహ్లాదపరిచే ఏర్పాట్లు ఏమీ లేవు. దీంతో నాటినుండి నేటి వరకు బ్లాక్బెర్రీని చూసే పర్యాటకులే కరువయ్యారు. ఒకసారి చూసిన వారు మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది.



బ్లాక్బెర్రీ ఐస్లాండ్ను గతేడాది డిసెంబర్-3న అటవీ అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు. ఒక్కో పర్యాటకుడికి రూ.100 ఫీజుగా నిర్ణయించారు. ఇక కారుకైతే నైజ1000 ఎంట్రీ ఫీజుగా నడుస్తోంది. ఇద్దరు సిబ్బందిని ఉంచినా.. ఇప్పటివరకు వారికి వేతనాలు ఇచ్చిన పాపాన పోలేదనే ఆరోపణలొస్తు న్నాయి. ఎంట్రీ నుండి సుమారు కిలోమీటర్ పైబడి చేరుకున్న పర్యాటకులకు అక్కడ ఎత్తైన మంచె, వాగులో ఉన్న ఇసుక తప్ప ఏమీ ఉండదు. ఈ రెండింటిని చూసేందుకు రూ.100 కట్టడం ఏంటని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారిపై ఉండి చూస్తే ఇదేదో కొత్తగా ఏర్పాటు చేసినట్టుందని సస్పెన్స్తో వెళ్లాల్సిందే తప్ప తెలిసిన వారెవరు దీనిని చూసేందుకు వెళ్లరని పలువురు పేర్కొంటున్నారు. ముందు గేటు లోపల మంచ తప్ప అటవీశాఖ ఇందులో పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిందేమీ లేదని, ఇది ఒక రకంగా మోసమేనని పర్యాటకులు పేర్కొంటున్నారు. మండలంలో ఉన్న లక్నవరం పర్యాటక కేంద్రం పర్యాటకులతో ప్రతిరోజు కిటికీలాడతుంటే నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బ్లాక్ బెర్రీ మాత్రం పర్యాటకులు లేక వెలవెలబోతోంది. ఇప్పటికైనా అటవీ అధికారులు పర్యాటకులకు పలు రకాల ఈవెంట్లను ఏర్పాటు చేస్తే మంచిదని పర్యాటకులు సూచిస్తున్నారు.

పర్యాటకుల జేబులకు చిల్లులు పెట్టడం సరకాదు

కేవలం ఒక మంచెను పాడుతున్న సెలయేరును చూసేందుకు కిలోమీటర్ పైన నడవాల్సిన అవసరం పర్యాటకులకు అసహనాన్ని తెప్పిస్తోందని అంటున్నారు. పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి. ఇందులోమ నూతన నిర్మాణాలు చేపట్టిన తర్వాత ప్రారంభిస్తే మంచిద. అంతేకానీ, పర్యాటకుల జేబులకు చిల్లులు పెట్టడం సరి కాదు.

-పర్యాటకులు



కరెంట్ కోతలు.. సిబ్బంది లేక వెతలు

నవతెలంగాణ-మంగపేట

వేసవి రాకముందే కరెంట్ కోతల వెతలు మొదలయ్యాయి. దీంతో యాసంగి వరి పంటలు పొట్ట దశలో ఉండగా సకాలంలో నీరందక రైతులు ఇబ్బందులు దుతున్నారు. మండలంలో ఐదు విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నప్పటికీ వాటిల్లో సరిపడా సిబ్బంది లేక పోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని సిబ్బంది వాపోతున్నారు. వెరసి సకాలంలో విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతాంగం పంటపొలాల్లోని బోర్లు నడవక పొట్ట దశలోని వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది.

మండలంలోని మంగపేట, కమలాపురం, మల్లూరు, కత్తిగూడెం, అకినేపల్లి మల్లారం సబ్ స్టేషన్లలో లైన్ ఇన్స్ పెక్టర్, లైన్ మెన్, జూనియర్ లైన్ మెన్, తదితర సిబ్బంది ఉండాల్సి ఉండగా కొన్ని



సబ్ స్టేషన్లలో లైన్ ఇన్స్ పెక్టర్, లైన్ మెన్, జూనియర్ లైన్ మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో లైన్ ఇన్స్ పెక్టర్, లైన్ మెన్, జూనియర్ లైన్ మెన్ పోస్టులు ఖాళీగా ఉండగా దాని పరిధి గ్రామాలైన కోమటిపల్లి గ్రామంలో జూనియర్ లైన్మెన్, నర్సాపురం బోరు గ్రామంలో జూనియర్ లైన్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో బుచ్చంపేటలో పని చేస్తున్న జూనియర్ లైన్ మెన్ ఇతర సిబ్బందిపై మంగపేట సబ్‌స్టేషన్ అదనపు భారం పడుతోంది. సబ్ స్టేషన్ పరిధిలో మంగపేట టౌన్, గంపోనిగూడెం, కోమటిపల్లి, బుచ్చంపేట, కొత్తపేట, నర్సాపురం బోరు, నర్సాయి గూడెం, అబ్బాయిగూడెం, బాలన్నగూడెం, నీలాద్రి పేట, బొమ్మాయిగూడెం తదితర గ్రామాల్లో నెలవారి విద్యుత్ బిల్లులు, లైన్ మెయింటెనెన్స్, ట్రాన్స్ ఫారాల మెయింటెనెన్స్, బిల్లుల వసూళ్లు, రైతులకిచ్చే త్రీ ఫేజ్ కరెంట్ ఇబ్బందులు అపరిష్కృతంగా ఉంటున్నాయి. వీటి పరిష్కారానికి సబ్ స్టేషన్లలోని ఖాళీలను భర్తీ చేసి మండలంలో వేసవి కరెంట్ ఇబ్బందులను తొలగించేందుకు సిబ్బందిని భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తుపాకులగూడెం బ్యారేజీ ద్వారా చెరువులు నింపాలి : ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు

తూపాకులగూడెం బ్యారేజ్ నుండి కాలువల ద్వారా ఏజెన్సీ మండలాలైన కన్నాయిగూడెం, ఎటునాగారం, మంగపేట, తాడ్వాయి, కొత్తగూడ, గంగారం మండలాల్లోని చెరువుల నింపి సాగునీరందించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కోరారు. సోమవారం హైదరాబాద్ జల సౌధలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్) మురళీధర్ను కలిసి లేఖ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంగపేట మండలం లోని మల్లూరు వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి మల్లూరు ప్రాజెక్టులోకి నీటిని మళ్లించాలన, గౌరారం వాగు పై చెక్ డ్యామ్ నిర్మించి చేరుపల్లి పెద్ద చెరువులోకి నీటిని మళ్లించాలన్నారు. త ద్వారా వేలాది ఎకరాలు సాగులోకి వస్తాయని అన్నారు. పాఖాల చెరువు పై లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, పాఖల కొత్తగూడ మండల పరిధి ముస్మి చెరువును రిజర్వాయర్ గా మార్చాలన్నారు. రామప్ప చెరువు నుండి జనగామకు పోతున్న దేవాదుల పైప్ లైన్కు అత్యంత దగ్గర ఉన్న ఇంచెన్ చెరువుకు గోదావరి జలాలు లిఫ్ట్ చేయాలని కోరారు. గంగారం మండలం పందిపంపుల వాగు పై చెక్ డ్యామ్ నిర్మించాలని, ములుగు మండలం పోట్లాపూర్ వరద ఎదళ్ళ చెరువు వద్ద కెనాల్ పై ఆఫ్-టెక్ నిర్మించాలన్నారు. తద్వారా 6 వేల ఎకరాలకు సాగు నీరు అందించొచ్చన్నారు. రామప్ప చెరువు నుండి రంగాయ చెరువుకు పోతున్న దేవాదుల కాల్వ ద్వారా కొడిశల కుంట ప్రాంతానికి సాగు నీరు ఇచ్చుటకు మంజూరైన పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. రామప్ప నుండి లక్నవరంకు మంజూరైన దేవాదుల పైప్ లైన్ పనులకు భూసేకరణ త్వరిగతిన పూర్తి చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామములో ఉన్న పెద్దచెరువుకు తూములు ఏర్పాటు చేయాలన్నారు. కొడిశాలకుంట నుంచి రామచంద్రపురం,మల్లంపల్లి జాకారం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పనులకు నిధులు మంజూరు అయి నప్పటికి పనులు చేపట్టలేదన్నారు. తుపాకుల గూడెం బ్యారేజ్ కి డౌన్ స్ట్రీమ్ కింద ఉన్న కన్నాయిగూడెం మండలంలో గ్రౌండ్ వాటర్ సుమారు 600 నుండి 700 ఫీట్స్ వరకు ఉండడంతో పంట పొలాల్లో వేసిన బోర్లు, మోటర్లు పనిచేయడం లేదన్నారు. ,టీఎస్ఎన్పిడిసిఎల్ ద్వారా ప్రత్యేక జీఓ విడుదల చేసి పైపులైన్ ద్వారా కన్నాయిగూడెం మండల రైతుంగానికి నీరందించాలన్నారు. ములుగు నియోజకవర్గం లోని గల అనేక వాగులు ,తొగులపై చెక్ డ్యామ్లు నిర్మించి చిన్న- సన్న కారు రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు.లక్నవరం చెరువు కాలువలకు ఇరువైపుల గైడ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మురళీధర్ త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సీతక్క వెంట టీపీసీసీ సభ్యులు అశోక్ ఉన్నారు.



ఎమ్మెల్సీ కవితను కలిసిన చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సోమవారం హైదరాబాద్లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రాలు ప్రసాదం అందజేశారు. ఈనెల 17న ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిబ భారతదేశ ప్రధానిగా కావాలని ఆకాంక్షించారు. భూపాలపల్లి జిల్లా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరా స్వామి సన్నిధి, త్రివేణి సంగమ నది తీరాన ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో పురోహితుల పూజలు చేశారు. అనంతరం సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవిత స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రాలు అందజేసినట్టుమ చల్ల నారాయణరెడ్డి తెలిపారు..

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు సన్మానం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని నాచారం గ్రామపరిదిలోని మల్లన్న గుట్టలో గత నాలుగైదు రోజులుగా శ్రీమల్లిఖార్జున స్వామి జాతర వేడుకలు అంగరంగవైభవంగా నిర్వాహకులు చేకూరి దేవరాజు ,కొమురయ్య, శివ,నక్క కుమార్ నిర్వహించారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ మల్లికార్జున స్వామి జాతరలో సందర్శకులకు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. మల్లన్న గుట్టను సందర్శించిన జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కార్యదర్శి పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



నవతెలంగాణ-మల్హర్‌రావు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు అన్నారు. మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్త పుల్లూరి లింగరావు ప్రమాదవశాత్తు ఇటీవల చనిపోయాడు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన రూ.2లక్షల చెక్కును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మంథని నియోజకవర్గ ఇంచార్జి, పేద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఆయూబ్ ఖాన్, నాయకులు యాదగిరి రావు, భాద్రపు సమ్మయ్య సమ్మిరెడ్డి శ్రీశైలం లచ్చయ్యా, రమేష్, దమెర ముత్తయ్య, పోచయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ



నవతెలంగాణ - ములుగు

గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెం గ్రామానికి చెందిన కూలీలు తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో ఇటీవల ఆటో ప్రమాదానికి గురె ఎల్ల బోయిన సునీత, బానోత్ జ్యోతిలు మృతిచెందారు. మిగతా కూలీలు తీవ్ర గాయాల పాలైన విషయం విధితమే. సోమవారం గిరిజన సంక్షేమ సేవా సమితి జిల్లా యూత్ అధ్యక్షుడు జేపీ నాయక్ జన్మదిన సందర్భంగా ఆటో ప్రమాదానికి గురైన వారికి గిరిజన సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, పండ్లు అందజేశారు. పస్రా ఎస్సై కరుణాకర్ రావు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గిరిజన సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట వైద్యాధికారి చంద్రకరన్, జిల్లా యూత్ అధ్యక్షుడు జేపీ నాయక్, మహబూబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు భూక్య మోహన్, ఎంపిటిసి రామచందర్, రమేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, సురేష్, రాజు నాయక్, తులసి రామ్, జంపయ్య పాల్గొన్నారు.

ఆన్లైన్‌లో పోస్టల్ ఖాతా తెరచుకునే వెసులుబాటు

ములుగు సబ్ డివిజన్ పోస్ట్ ఆఫీస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రామ్మూర్తి

నవతెలంగాణ- ములుగు

పోస్టల్ ఖాతా తెరవాలనుకునే కస్టమర్లకు వివిధ రకాల స్కీములతో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న భారత తపాల శాఖ ప్రజలకు మరింత చేరువ య్యేందుకు నడుంబిగించిందని, ఇందులో భాగంగా ప్రజలు తపాల శాఖకు చెందిన స్కీమ్‌లను ఆన్లైన్లో నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించిందని ములుగు సబ్ డివిజన్ పోస్టాఫీసు ఇన్స్పెక్టర్ సిహెచ్ రామమూర్తి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పోస్టాఫీసు రాకుండానే ప్రజలు ఇంటి వద్దనే ఆన్లైన్ ద్వారా పోస్టల్ ఖాతా చేసుకోవచ్చుని అయన అన్నారు. పోస్టాఫీసు ఖాతా ఓపెన్ చేయాలనుకునే వారు పోస్టు ఇన్ఫో అనే అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకుని, తద్వారా వారి చిరునామా, ఇతర వివరాలు నమోదు చేసుకొని సర్వీస్ రిక్వెస్ట్ రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిన వెంటనే సంబంధిత పోస్టల్ సిబ్బంది ఇంటి వద్దకు వస్తారని చెప్పారు. దరఖాస్తు పారం, డబ్బులు సేకరించి పోస్టాఫీసులో అందజేస్తారన్నారు. ఈ సేవలకు పోస్టల్ శాఖ వారు ఏలాంటి అదనపు రుసుము తీసుకోరాని తెలిపారు. అలాగే ఈ-పాస్ బుక్ ద్వారా ఖాతా జమ లావాదేవీలు చూసుకోవచ్చన్నారు. సమాచారమం కోసం టోల్ ఫ్రీనంబర్ 18002666868లో సంప్రదించొచ్చన సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అయన విజ్ఞప్తి చేశారు.

ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి : ఐఎన్టీయూసీ

నవతెలంగాణ- కోల్ బెల్ట్

ఈనెల 23న భూపాలపల్లికి విచ్చేస్తున్న మంత్రి కేటీఆర్ భూపాల పల్లిలో 20 సంవత్సరాలుగా నివాసముంటున్న సుభాష్ కాలనీ, కృష్ణ కాలనీ కార్మికులకు ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసిన పద్ధతిలో పట్టాలు అందించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూని (ఐఎన్టియుసి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఐఎన్టియుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు కేసీఆర్ చెప్పినట్టు సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తున్నట్టు కేటీఆర్ ప్రకటించాలన్నారు. సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు నిర్మాణానికి వడ్డీ లేని రుణం రూ.20 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేసారు. భూపాలపల్లిలో సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ క్వార్టర్లను కార్మికులకు పంపిణీ చేయాలన్నారు. బ్యారెక్‌లలో కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించాలని, కేటికే- 8 ఇంక్ లైన్ ను ప్రయివేట్ పరం చేయకుండా సింగరేణికే పూర్తిస్థాయిలో కేటాయించాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు రాజెందర్, రఘుపతి రెడ్డి, అశోక్, మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, ఎస్ .జనార్దన్ , బండి శ్రీనివాస్, పి .కృష్ణ ,సిహెచ్.లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరన

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, 2023 నూతన సంవత్సర డైరీల ను కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వైవి గణేష్ లతో కలసి సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ అధికారుల సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్ధవంతంగా అందజేస్తున్నామని అన్నారు. జిల్లా అభివృద్ధి దిశలో పయనించేందుకు ఉద్యోగులు, అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డీఆర్ఓ రమాదేవి, టీజీవో అసోసియేషన్, ములుగు జిల్లా అధ్యక్షులు వెంకయ్య, ఉపాధ్యక్షులు ప్రకాష్ , సహాధ్యక్షులు అప్పయ్య, కోశాధికారి సంతోష్ , సహాయ అధ్యక్షులు విజయ భాస్కర్ లక్ష్మీ, సర్దార్ సింగ్, రఫీక్ పబ్లిసిటీ సెక్రటరీ, భాగ్యలక్ష్మి, సర్దార్ సింగ్, సంయుక్త కార్యదర్శులు, ఇతర ఈసి సభ్యులు పాల్గొన్నారు.



హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, టేబుల్ క్యాలెండర్ ను ములుగు జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ములుగు జిల్లాలో మారుమూల గ్రామాలలో నివసిస్తున్న వారికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పట్ల ఆరోగ్య విద్య బోధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, డిస్ట్రిక్ రెవెన్యూ అధికారి రమాదేవి, ఇన్చార్జి డెమో తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కెపి సంపత్ రావు ,హెల్త్ ఎడ్యుకేటర్స్ ఎస్ సంపత్, భాస్కర్, స్వరూప, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు 2023 సంవత్సర డైరీని ఐటీడీఏ పీఓ అంకిత్ సోమవారం ఆవిష్కరించి నట్లు సంఘం జిల్లా అద్యుడు, బ్రాహ్మణపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కల్తి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పీఓ కార్యాలయంలో ఏఓ వసంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పీఓ, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఎల్ శ్రీరాములు ముఖ్య అతిధిగా హాజరై డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులుసం శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అద్యక్షుడు పి గంగు, రాష్ట్ర భాద్యులు వీరులాల్, నాగేశ్వరరావు, పారంగపాణి, మహిళా కార్యదర్శి రేవతి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన తిర్వాయిముడి రవి గత నాలుగు రోజుల క్రితం గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. బాధితుడి కుటుంబ సభ్యులకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, టిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేలను ఆర్థికసాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తిరువాయిముడి రవి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులోనూ తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, బిఆర్ఎస్ ములుగు మండల యూత్ అధ్యక్షుడు బైకాని సాగర్, వినయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కాగా కాటాపూర్ అదే గ్రామానికి చెందిన పాలకుర్తి వెంకటరాం నర్సయ్య గౌడ్, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.

గ్రామీణ వైద్యునికి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన సీనియర్ గ్రామీణ వైద్యుడు ఎండీ అజిత్ తల్లి ఎండి పాతిమా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని గ్రామంలో ఉన్న తోటి గ్రామీణ వైద్యులు పరామర్శించి రూ.4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడొద్దు అసోసియేషన్ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి జంబోజు రవిందర్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కేశవ్, రాజు, ప్రసాద్, శ్రీనివాస్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ స్టాఫ్ రిలే నిరాహార దీక్షలకు కిషన్ మద్దతు

నవతెలంగాణ- కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో మైనింగ్ స్టాఫ్ రెండు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వైయస్సార్టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ మద్దతు తెలిపారు. కేఎల్పీ గనిలో సాదుల ప్రకాష్ మైనింగ్ సర్దార్ ను డిస్మిస్ చేసిన కారణంగా మైనింగ్ స్టాఫ్ చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించి మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అడుగడుగునా మైనింగ్ స్టాఫ్ సమస్యలను ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని అనేక సందర్భాలలో మైనింగ్ స్టాఫ్ తన దృష్టికి తెచ్చా రని అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కెఎల్పి గనిలో జరిగిన ప్రమాదానికి మైనింగ్ సర్దార్ సాదుల ప్రకాష్‌ను బాధ్యుడిగా చేస్తూ యాజమాన్యం సర్వీస్ నుండి డిస్మిస్ చేయడం దారుణమని అన్నారు. మానవ దక్పథంతో యజమాన్యం పునరాలోచన చేయాలని కోరారు. ఇప్పటికైనా సింగరేణి యజమాన్యం పునరాలోచించి డిస్మిస్ అయిన సాధుల ప్రకాశంను వెంటనే డ్యూటీలకు తీసుకోవాలని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు చొరవ తీసుకొని కార్మికుల పక్షాన విలబడాలని సూచించారు. లేదంటే ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలు





పరిష్కారానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరుస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హామినిచ్చారు. సోమవారం సాయంత్రం హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌కు రేవంత్‌రెడ్డి చేరుకున్నారు. ఆయనకు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరంలో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో భూములిస్తూ జీవోలిచ్చినా నేటికీ ఆ భూమిని జర్నలిస్టులకు స్వాధీనపరచలేదన్నారు. పైపెచ్చు ఆ భూములు కబ్జాకు గురయ్యాయని, ఆ భూములను కాపాడలేకపోయారన్నారు. ఈ భూముల విషయంలో పోలీసు కమిషనర్, కలెక్టర్‌లతో మాట్లాడుతానన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, బస్సు, రైలు రాయితీలు ఇవ్వడం జరిగిందన్నారు. కరోనా సమయంలో జర్నలిస్టుల రైలుప్రయాణ రాయితీలను తొలగించారన్నారు. జర్నలిస్టుల సమస్యలపై హామిలిచ్చినా నేటికి రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, ప్రెస్‌క్లబ్ పాలకవర్గం అమర్, విష్ణువర్ధన్, శ్యాంకుమార్, బి. శ్రీనివాస్, ఎస్. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుడు

తోట పవన్‌పై దాడి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ యువనేత తోట పవన్ పై సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తీవ్రంగా దాడిచేశారు. సోమవారం రాత్రి హన్మకొండ చౌరస్తాలో హాత్ సే హాత్ జోడో రేవంత్ యాత్రలో భాగంగా హన్మకొండ చౌరస్తా పరిధిలో జరిగిన కార్నర్ మీటింగ్ కాంగ్రెస్ శ్రేణులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ సభలో రేవంత్ రెడ్డి కాన్వాయ్ కొద్దిదూరంపోయిన వెంటనే తోట పవన్ పై గుర్తు తెలియని వ్యక్తలు దారుణంగా దాడి చేశారు. ఆలస్యంగా గుర్తించిన తోటి కార్యకర్తలు ఆయన్ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తోట పవన్ అపస్మారక స్థితిలో ఉన్నాడు. ఈ సంఘటన నగరంలో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా పవన్ ఇచ్చిన వాంగ్మూలంలో ఇద్దరు వ్యక్తుల పేర్లు చెప్పినట్లు సమాచారం. పూర్తి వివరా లు తెలియాల్సి ఉంది.

మనం కలిసుంటేనే కిందోళ్లు కలిసుంటరు : వీహెచ్







నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

మనం కలిసుంటే కిందోళ్ల కలిసుంటరని పీసీసీ మాజీ అధ్యక్షులు వి. హన్మంతరావు, రేవంత్‌రెడ్డి భుజంపై చేయి వేసి చెప్పడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. సోమవారం రాత్రి 8.10 గంటలకు హన్మకొండ చౌరస్తాలో 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు హన్మకొండ డీసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి. హన్మంతరావు మాట్లాడుతూ 2002లో ఇదే వరంగల్‌లో బిసి గర్జన సభను విజయవంతం చేశాక రాష్ట్రంలో 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వరంగల్ జిల్లా తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమికి పోషించిందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన జయశంకర్ సార్‌పేరు మీద పెట్టిన పార్క్‌ను పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామిలను నెరవేర్చలేదన్నారు. దళితులకు 3ఎకరాల భూమి అని విస్మరించారన్నారు. 5 ఎకరాలలోపు వున్న రైతులకు రైతుబంధు ఇవ్వమని డిమాండ్ చేస్తే 50 ఎకరాలున్న వాళ్లకు కూడా రైతుబంధు ఇచ్చారన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని అధోగతికి తీసుకువచ్చారన్నారు. పేదల ఖాతాల్లో డబ్బులు వేస్తానని రూపాయి కూడా వేయలేకపోయారన్నారు. అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తున్నాడని, విశాఖఉక్కును కూడా ప్రైవేటు చేసి అదానికి అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. మాయమాటలు చెప్పే మోదీని గద్దె దింపాలన్నారు.

ఐదుగురు ఎమ్మెల్యేలు అదానీలు, అంబానీలు.. : వేం నరేందర్‌రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదుగురు వరంగల్ పశ్చిమ, తూర్పు, పరకాల, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు అంబానీ, అదానీలుగా ఎదిగారని టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. పేదోళ్లకు పథకాలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు.

ఒక్క ఇల్లు ఇచ్చినా రాజకీయాల నుండి తప్పుకుంటా.. : నాయిని

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లునైనా పేదలకు ఇస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈసారి ఎన్నికల్లో నేనే బరిలో వుంటానన్నారు. ఎమ్మెల్యేకిచ్చిన రూ.5 కోట్ల నిధులను కూడా ఖర్చు పెట్టలేని దద్దమ్మ అని వినయ్‌భాస్కర్‌ను విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేల్లో 11 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కడు రూ.100 కోట్లకు తక్కువ లేరన్నారు. జిల్లాలో రక్తం తాగుతున్నారన్నారు.

భూకబ్జాలు చేస్తున్న కార్పొరేటర్ల మీదనే కాదని, వారి వెనుకున్న ఎమ్మెల్యేలపై కేసులు పెట్టాలన్నారు. మనకిది జీవన్మరణ సమస్య అని మనమంతా ఉక్కు పిడికిలి బిగించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు.

రూ.175 కోట్లతో తాగునీటి పథకాలు : ఎర్రబెల్లి స్వర్ణ

వరంగల్ నగరంలో రోజూ తాగునీటి ఎద్దడి నివారణకు నేను మేయర్‌గా వున్న సందర్భంలో రూ.175 కోట్లతో తాగునీటి పథకాలను పూర్తి చేశామని మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లక్షలాది ఇండ్లను పేదలకు పంపిణీ చేశామని ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్రూం ఇంటిని ఇవ్వలేకపోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం తప్పా చేసిందేమి లేదన్నారు.

రేవంత్‌కు ఘన స్వాగతం

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. సోమవారం సాయంత్రం 5.30 గంటలకు మడికొండలో హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తొలుత కాజీపేట దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖుస్రూ పాషా నేతృత్వంలో మైనార్టీ నేతలు పలు సమస్యలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అక్కడి నుండి 6.20 గంటలకు ఆర్ట్స్ కాలేజీ వద్దకు చేరుకోగానే, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి హంగామా చేశాయి.



